https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక




రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి

2 లో..

సంపుటి 13 | సంచిక 224 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 20

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | మంగళవారం 21, ఏప్రిల్ 2026





మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అందరికీ దగా
- యూరియా కోసం మళ్లీ క్యూలు కట్టాల్సిన దుస్థితి
- రెండేళ్లయినా ఒక్క నిర్మాణాత్మక పనిలేదు
- ప్రాజెక్టులను పడావు పెట్టారు.. కరెంట్‌కు ఎగనామం పెట్టారు
- భూకబ్జాలు..అవినీతి తాండవిస్తోంది
- జగిత్యాల సభలో కెసిఆర్ విమర్శలు

జగిత్యాల,20 ఏప్రిల్ (ప్రజా ప్రతిభ):

తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆరఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హావిలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆరఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి-తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని

కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని

మిగతా 2లో..

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ అవినీతి

- అద్భుతమైన కట్టడం అంటూ ప్రచారాలు
- లోపాలు ఉన్నాయని 2020లోనే అధికారుల వెల్లడి
- కాళేశ్వరాన్ని చూపి 2018 ఎన్నికల్లో లబ్ధి
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని కేంద్రం
- నిపుణులతో కలసి పరిశీలించిన సిఎం రేవంత్
- దీనిని పడావు పెడితే మరింత నష్టం తప్పేలా లేదు
- రిపేర్ చేయించి నీటిని అందుబాటులోకి తెస్తాం
- అవినీతి బయట పడుతుందనే జగిత్యాల సభ
- విడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, 20 ఏప్రిల్ (ప్రజా ప్రతిభ):

కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. సోమవారం మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎసఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సవిక్షా సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని, వారి లేఖలను అప్పటి సీఎం, ఎల్ అండ్ టీ అధికారులు పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిపోయిందని గుర్తు చేశారు. అన్నీ దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నించారని.. కానీ, ప్రకృతి మరొకటి తలచి బ్యారేజీ పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి తెలిసిందన్నారు. మేడిగడ్డ సందర్శనకు మంత్రులతో కలిసి వెళ్లిన సీఎం.. బ్యారేజీ మరమ్మతుల కార్యాచరణపై అధికారులతో సవిక్షించారు. అనంతరం ఎల్ అండ్ టీ అతిథిగృహంలో నిర్వహించిన విడియా సమావేశంలో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో

మిగతా 2లో..



అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్

సుప్రీంకోర్టు తీర్పుతో సుంకాల తిరిగి చెల్లింపు

2 లో..



దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ


2 లో..



రేవంత్ సభకు పోటీ

జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

2 లో..



జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

బస్సు బోల్తాపడి 15మంది మృతి

2 లో..





https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ఎక్కు పుర్వం
తెలుగు దినపత్రిక

రేవంత్ సభకు పోటీ

జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్, 20 ఏప్రిల్ (ప్రజా ప్రతిభ):



సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆరఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆరఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదని అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త విడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అపకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.



జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

బస్సు బోల్తాపడి 15మంది మృతి

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సవిపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సవిపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని



ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంత-రతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు.

అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్

సుప్రీంకోర్టు తీర్పుతో సుంకాల తిరిగి చెల్లింపు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు పక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ పక్రియగా నిలవనుంది. గతేడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లు బాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. కెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.





మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆరఎస్‌కు ఊపు వస్తోందన్నారు.జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆరఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆరఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో విరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ విరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏవి లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆరఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే విటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి విటర్లు పెడుతున్నారని.. విటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బీఆరఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరాన్ని చూపించి లబ్ధి పొందారు. మేడిగడ్డ విషయంలో కేంద్రం సీబీఐ విచారణను ఇప్పటికీ ప్రారంభించలేదు. సీబీఐ విచారణ వెంటనే ప్రారంభించాలని ఇటీవలే మరోలేఖ రాశాం. రూ.1.50 లక్షల కోట్లలో రూ.లక్ష కోట్లు ఇప్పటికే కాంట్రాక్టర్లకు చెల్లించారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసే ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టును చూస్తూ వదిలేయలేం. సాంకేతిక నిపుణులతో పాటు మేం పరిశీలనకు వచ్చిన రోజే కేసీఆర్ విటింగ్ పెట్టుకున్నారు. నిజాలు తెలియకూడదనే ఇవాళ కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎసఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి పనిలో ఎన్డీఎసఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని ప్రకృతే గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎసఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు. తాము పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు..? అని



ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరంపై లక్షకోట్లు ఖర్చుచేసి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. దీనిని తాము వదిలేయలేక, దీనిపై ఖర్చు చేయలేక సాంకేతిక నిపుణులతో ఇక్కడికి వచ్చామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నెల రోజుల ముందే అధికారులతో, సాంకేతిక నిపుణులతో ఇవాళ సమావేశం పెట్టుకున్నామని తెలిపారు. నిజాలు బయట పడతాయని తెలిసి ఇవాళ కావాలని వాళ్లు ఓ విటింగ్ పెట్టుకున్నారని.. అయినా మేం అనుమతులు ఇచ్చామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తెలివి ఉందని.. మాట్లాడుతున్నారో, తెలివి లేక మాట్లాడుతున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు అని ఉద్ఘాటించారు. హరీశ్‌రావు నిక్కర్‌తో తిరక్కముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని విమర్శించారు. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంటలు పండించారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదని హెచ్చరించారు.. దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా ఊరికే వదలబోమని.. రిపేర్లు చేసి నీరు అందిస్తామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ హయాంలో చేసిన బండారం బయటపడుతుందని వాళ్లు ఈరోజు విటింగ్ పెట్టుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సీబీఐ విచారణ జరుపుతారని బీజేపీ వాళ్ల కాళ్లు మొక్కించేందుకే హరీశ్‌రావు, వినోద్ రావు ఢిల్లీకి పోయారని విమర్శించారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తారని తెలిసి బీజేపీ నేతల కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి పరుగెత్తారని విమర్శించారు. విడియా బయటపెట్టినా వాళ్లు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన ఎందుకు చేయలేదని నిలదీశారు. బీజేపీని అడ్డుపెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయట పడతామంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. హరీశ్‌రావు ఢిల్లీ రహస్య పర్యటనన విడియా బయట పెట్టిందని తెలిపారు. హరీశ్‌రావు రహస్య పర్యటన వెనక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో హరీశ్‌రావు బయటపెట్టాలని సవాల్ విసిరారు. జడ్జిమెంట్ ప్రకటించకముందు వాదించడానికి వీలుండదని అన్నారు. మరి న్యాయవాదులను కలవడానికి వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2009లో రూ.38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని ప్రస్తావించారు. ప్రాణహిత చేవేళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కేసీఆర్ రిడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారని ఆగ్రహించారు. అంచనాలను రూ.లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని తెలిపారు. ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారని మండిపడ్డారు. 2023 లో మేడిగడ్డ కుప్పకూలిందని అన్నారు. అన్నిటిని దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1వ తేదీన ఎన్డీఎసఏ ప్రాథమిక రిపోర్ట్ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని ప్రస్తావించారు. ఆ నివేదికను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎన్డీఎసఏ చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సవిక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి

ప్రాజెక్టు భద్రత భవిష్యత్తుపై కార్యాచరణ

కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్, 20 ఏప్రిల్ (ప్రజా ప్రతిభ):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్



తిదితరులు పాల్గొన్నారు.

ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు, పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత, భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

జపాన్‌లో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు

సునావి హెచ్చరిక జారీ

టోక్యో: జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునావి హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల



కిలోవిటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద భవనా

సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయితీ అభివృద్ధి

- సర్పంచ్ కోర్సా చంద్రలేఖ
- ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు
- సంత వేలంపాట 96000/- పూర్తి
- సంగం జయంత్ , తండ్రి రవి.
- అభివృద్ధి పథంలో పంచాయతీ






ములకలపల్లి , ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున సర్పంచ్ కోర్సా చంద్రలేఖ అధ్యక్షతన మండల పంచాయతీ అధికారి పి.రమేష్ బాబు పర్యవేక్షణలో నిర్వహించిన సంత వేలం పాటను 96000/- తొంబై ఆరు వేల రూపాయలకు సంగం.జయంత్ , తండ్రి రవి ఒక్క సంవత్సరానికి పాడుకోవడం జరిగింది. ఈ వేలంపాట కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,మీడియా మిత్రులు,పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

రేషన్ దుకాణంపై
రావిచెట్టును తొలగించండి

- మహావృక్షంగా ఎదుగుతున్న చెట్టు
- పట్టించుకోని జిసిసి అధికారులు

ములకలపల్లి , ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):



మండల కేంద్రంలో గల రేషన్ దుకాణ బిల్డింగ్ పై రావిచెట్టు మొలచి గత కొన్ని సంవత్సరం నుండి మహావృక్షంగా ఎదుగుతున్న కనీసం అధికారులు పట్టించుకోని కారణంగా ఆ చెట్టు మహావృక్షంగా ఎదుగుతూ ఆ భవనం మొత్తం ఆక్రమించుకొని భవనం బీటలు వారి దాని వేర్లు భవనంలోని రూములను ఆక్రమించుకుంది. దీనితో ఆ భవనం ఎప్పుడు కూలుతుందో ఎవరికి తెలియదు. ఈ నెలలో మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడం మూలంగా నిత్యం జిసిసి దుకాణంలో కనీసం 100 మంది వరకు ఉంటున్నారు. ఏదైనా జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు. వెంటనే జిసిసి మేజర్, సంబంధిత అధికారులు స్పందించి మహావృక్షాన్ని తొలగించి భవనాన్ని కాపాడాల్సిందిగా అలాగే ఏదైనా ప్రమాదం జరగకముందే దీన్ని తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున మండల కార్యదర్శి మహమ్మద్ యుసుఫ్ కోరారు. అదేవిధంగా నూతన భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

చలివేంద్రాలను ప్రారంభించిన
ఎంపిడిఓ శ్రీధర్ రాజు



తల్లాడ, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని సర్పంచులు భుక్యా కాళోజి, నల్లగొర్ల రాధా, ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేజర్ల, తెలగవరం,గ్రామ పంచాయితీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీధర్ రాజు, పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని తెలిపారు. ప్రజలు ఎండల్లో తిరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు, సిలివేరు నరసింహారావు,సెక్రటరీ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల మధ్య
మద్యం సిండికేట్ చిచ్చు..?

- డబ్బులు పంపిణీలో వివక్షత పర్వం
- విలేకరులకు డబ్బులు ఎందుకు ఇస్తున్నట్లు?
- దండా కోసమేనా అంటూ ప్రశ్నల వర్షం
- ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా
- ఎక్సైజ్ శాఖ ఏం చేస్తున్నట్లు?



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మూడు రోజుల కిందట మద్యం సిండికేట్ తరఫున కొన్ని ప్రధాన పత్రికలకు సంబంధించిన కొంత మంది విలేకరులకు డబ్బులు పంపిణీ చేయడం పట్ల జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. అసలు మద్యం సిండికేట్ విలేకరులకు ఎందుకు డబ్బులు ఇస్తున్నట్లు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ డబ్బుల పంపిణీలో కూడా వివక్షత చూపుతున్నట్లుగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొన్ని ప్రధాన పత్రికలకే సిండికేట్ తరఫున డబ్బులు ఇస్తున్నట్లుగా సిండికేట్ రాకెట్ చెప్పడంతో మరికొందరు విలేకరుల మధ్య చిచ్చు పెట్టినట్లుగా ఉందని పలువురు చర్చించుకోవడం గమనార్హం. విలేఖర్లకు పనికిరాని "తాంబూలం"ఇచ్చి మద్యం సిండికేట్ పేరుతో దండుకోవడం కోసమేనా..? ఇది ఎంత మాత్రం సహించరానిదని పలువురు మండిపడుతున్నారు. గత ఏడాది కూడా కొందరు విలేకరులకు ఇచ్చి మరి కొందరిని విస్మరించడం మూలంగా విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ పద్ధతి సిండికేట్ మళ్లీ ఎందుకు కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పెద్ద పత్రికల విలేకరులకు సిండికేట్ పంపిణీ చేసిన నోట్ల వివరాలను బహిర్గతపరచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

కరీంనగర్, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):





స్థానిక భగత్ నగర్‌లోని లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేటి సమాజంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, అందులో ప్రీ-ప్రైమరీ విద్య మొదటి మెట్టు అని తెలిపారు. తల్లిదండ్రులకు తమ పిల్లలు ఎదుగుతూ ఉండటం కన్నా ఆనందం మరొకటి లేదని అన్నారు.అనంతరం విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించారు. ప్లే స్కూల్ నిర్వహణ సులభం కాదని, దానిని విజయవంతంగా నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉమా ప్రసాద్, కరస్పాండెంట్ రవి లను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు
వంచేలా పోరాటాలు తీవ్రతరం చేయాలి

- రైతు సంఘం రైతాంగ పోరాట ఉద్యమాలు చేయాలి.
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్.

తల్లాడ, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):



మోడీ ట్రంప్ దోస్తీ తో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని రైతాంగ పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని రైతాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం మూడవ ఖమ్మంజిల్లా మహాసభలు తల్లాడ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ప్రారంభ సూచికంగా రైతు సంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు రైతు సంఘం జెండా ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ మహాసభ దుర్గి కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మన సరుకులు అమెరికాకు వెళితే 50% సంకలు చెల్లించాల్సి ఉందని అమెరికా వస్తువులు మన దేశానికి వస్తే పన్ను మినహాయించే విధంగా ట్రంప్ మోడీ ఒప్పందాలు ఉన్నాయని అమెరికా విక్రయించే పత్తి తదితర వస్తువులను ఇండియాలో అమ్మడంతో మన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ట్రంపు చర్యలు రాక్షస చర్యల అభివర్ణించారు. మోడీ ట్రంప్ చర్యలను ఖండించకపోవడం రైతాంగానికి తీవ్ర నష్టమన్నారు. 1936వ సంవత్సరంలో ప్రారంభమైన రైతాంగ పోరాటం 90 సంవత్సరాలు చేరిందన్నారు. దున్నేవాడికే భూమి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పదివేల గ్రామాలకు విముక్తి కల్పించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాటాలు తీవ్రతరం చేయాలని రైతు సంఘం రైతాంగ పోరాట ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు,మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, శీలం పకీర్ అమ్మ, గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముళ్ళ వీరభద్రం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు, జిల్లా నాయకులు బండి రమేష్, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణం కృష్ణయ్య అయినాల రామలింగేశ్వర రావు,సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరావు,డివైఎఫ్ఐ నాయకులు మేడి బలరాం,వంగూరి సుందర్రావు,తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

ములకలపల్లి , ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):





ములకలపల్లి మండలంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పూసుగూడేం, సీతాయిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటుగా సన్నరకం వడ్లకు 500/- బోనస్ ఇవ్వటం జరుగుతుంది. కావున రైతు సోదరులు ప్రభుత్వం ప్రకటించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం, ధాన్యం ను ధాన్యం సెంటర్ కి తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందవలసిందిగా తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల సమాఖ్య /జిల్లా సమాఖ్య అధ్యక్షులు ఎస్ సుజాత, తహసిల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో రామారావు, ఏవో, ఎస్ఐ మధు ప్రసాద్, ఏపిఎం రామ్ కుమార్, సర్పంచ్ లు, సుధీర్, ధర్మ, రవి, ఆదిలక్ష్మి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీ లు ఉపేందర్, వెంకటేశ్వర్లు, చెన్నమ్మ, కొనుగోలు కమిటీ సభ్యులు విఓఏ లు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ సందర్భంగా
ఆదివాసి మహిళలకు గొడుగుల పంపిణీ

చిన్న అరుణాచలం ట్రస్ట్ సేవా కార్యక్రమం
ఎండలో వ్యాపారం చేసే మహిళలకు చేయూత

భద్రాచలం, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని, శాస్త్రం చెప్పినట్లుగా ఈ రోజున దానం చేయవలసిన వస్తువుల్లో ఒకటైన గొడుగులను చిన్న అరుణాచలం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసి మహిళలకు పంపిణీ చేశారు. ఎండలో కష్టపడి జీవనం సాగిస్తున్న చిన్న వ్యాపార మహిళలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 8 మంది ఆదివాసి మహిళలకు గొడుగులను అందజేసి, వారి దైనందిన జీవనంలో ఎదురయ్యే ఎండ తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చేయూత అందించడం చిన్న అరుణాచలం ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న అరుణాచలం ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శివ నాగ స్వామి ముఖ్య పాత్ర పోషించగా, ట్రస్ట్ తరపున మహేష్ బాబు, అరుణ సేవా గణం సభ్యులు, కార్యదర్శి దామెర్ల మాధవి, అలాగే సాయి, రూపా తదితరులు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ, అక్షయ తృతీయ రోజున చేసే దానం శాశ్వత ఫలితాన్ని ఇస్తుందని, సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని నిలబెట్టుకోవచ్చని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను



కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు.

వనపర్తిలో నకిలీ కూలర్ల అమ్మకాలు

కన్నె (ఎర్ర) సూర్యుడు!!
ప్రభుత్వానికి ఆదాయపు పన్ను ఎగవేత!!
ఆదాయపు పన్ను!! సేల్స్ టాక్స్ అధికారుల వైపల్యం
జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి
వేసవికాలంలో ఎక్కడ చూసినా దోపిడీ!!

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

వేసవికాలం వస్తే చాలు వనపర్తి జిల్లా కేంద్రంలో చల్లనీటితోపాటు చివరకు ఎయిర్ కూలర్, ధరలకు రెక్కలు వస్తున్నాయి. ముఖ్యంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఎక్కడ లేని విధంగా కూలర్ల ధరలను వ్యాపారులు దారుణంగా మోసం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. నాణ్యతలేని కూలర్లు డూప్లికేట్ కంపెనీ పేరుతో ఒరిజినల్ కంపెనీ కూలర్ గా నమ్మించి మోసం చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలిసినా కూడా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ముఖ్యంగా ఎలాంటి బిల్లు లేకుండా ప్రభుత్వానికి చెల్లించవలసినటువంటి ఆదాయపు పన్ను ఇన్కమ్ టాక్స్ చెల్లించకుండా వ్యాపారస్తులు ప్రతిరోజు లక్షల రూపాయల డబ్బులు సంపాదిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నప్పటికీ సంబంధించిన జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు వస్తున్నాయి. బాధ్యతగల అధికారులు పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయకుండా ఏసీ రూములో ఏసీ కారులో తిరుగుతూ లగ్జరీ జీవితం గడుపుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల చెమట చుక్కలను నీటి చుక్కలుగా పరిగణిస్తున్నారని పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిగ్గులేని అధికారుల వైఫల్యం వల్లనే వనపర్తి లో వేసవికాలంలో తాగునీటి బాటిల్ వాటర్ బాటిల్ తో సహా ప్రతి విషయంలో మోసం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాడీ రోడ్లపై ప్రజలను నిర్దాక్షణ్యంగా మోసం చేసినా కూడా సంబంధించిన అధికారులు చూడకుండా వెళ్ళిపోతున్నారని ప్రజలు బాధపడుతున్నారు. ఒక జిల్లా స్థాయికి ఒక అధికారి ఉన్నప్పుడు అందులో ముఖ్యమైన అధికారి పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తుంటే పేద ప్రజల పరిస్థితి ఏమవుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదు అలాంటి సందర్భంలో కొంతమంది భయపడి చెప్పుకోలేక భయభ్రాంతులకు గురవుతున్నారు. అయినా కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లాతో పాటు పెబ్బేరు, కొత్తకోట, ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్,




కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, జడ్చర్ల, గద్వాల, నారాయణపేట, ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో మండల కేంద్రాలలో ఎక్కడ చూసినా వేసవికాలంలో నకిలీ కూలర్ల విక్రయాలు దర్జాగా అమ్ముతూ దోపిడీ చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ విషయాలు మీకెందుకు గుర్తుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్లు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు అనేక ప్రాంతాలలో వేసవికాలంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు మోసం జరగకుండా డూప్లికేట్ కూలర్ల విక్రయాలను అరికట్టాలని బిల్లు లేకుండా ఇల్లు లేకుండా ఇష్టారాజంగా కూలర్లను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు జారీ చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. గత మార్చి నెల నుంచి ఈ వ్యవహారం కొనసాగుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదు. అంతేకాక రోడ్ల పైన కూడా చలివేంద్రాలు చలి కేంద్రాలు అంబలి కేంద్రాలు పెట్టకపోవడం వల్ల జ్యూస్ సెంటర్లలో నాణ్యతలేని పౌడర్ వల్ల ప్రజల ప్రాణాలు గాలికి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా ఒరిజినల్ పెరుగు, మజ్జిగ లభించడం లేదని రసాయనాలతో కూడిన మజ్జిగ జ్యూస్, కేంద్రాలు పెట్టుకుని మోసం చేస్తూ మరికొంతమంది వాటర్ మిలన్, కరబూజ, రకరకాల పేర్లతో మోసం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఎయిర్ కూలర్ల పైన సంబంధించిన షాపుల పైన దాడులు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఎండాకాలంలో వడదెబ్బకు తట్టుకోలేక ప్రజలు విలువిలలాడుతున్న ఈ సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ఏమీ పట్టనట్లు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు అడ్రస్ లేకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలిపెట్టి వ్యక్తిగత వ్యాపారాలను చూసుకుంటున్నారని ఎన్నికల ముందు ఒక్క రూపాయి సొంత డబ్బులు ఖర్చు పెట్టకుండా అక్రమ సంపాదనతో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరిస్తున్నారు.


ఒక ఎకరం భూమి ఆక్రమణ

రైతు మండ్ల వేంకటమ్మ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు
పహాణీలో ఉన్నఈ భూమిని అప్పగించాలని కోరిన శిఖర్ గాని పల్లి మండ్ల వేంకటమ్మ

జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల మండలంలోని శిఖర్ గాని పల్లి గ్రామానికి చెందిన మండ్ల వేంకటమ్మ అనే రైతు తనకు చెందిన 1 ఎకరం పట్టా భూమిని బంధువులు ఆక్రమించారని, న్యాయం చేయాలని కోరుతూ జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జడ్చర్ల మండల పరిధిలోని శిఖర్ గాని పల్లి గ్రామం గంగాపూర్ శివారు లో సర్వే నంబర్ 888/ఆ/రూ, లోని 20 గుంటల భూమి 888/ఆ/లూ లో మరో 20 గుంటలు మొత్తం 01 ఎకరం భూమి ని తన పేరున పహాణీలో నమోదై ఉన్నప్పటికీ, బంధువులు అక్రమంగా దురాక్రమణ చేసి మరో వ్యక్తి పేరు డాక్యుమెంట్ నెంబర్ 6328/2006,8595/2006 తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తన పాస్ పోటోతో దొంగ రిజిస్ట్రేషన్ చేసి ఇబ్బంది కలిగిస్తున్నారని మండ్ల వేంకటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ ఇతర అధికారులపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రైతు మండ్ల వేంకటమ్మ పిర్యదులో కోరారు.వెంటనే సర్వే చేయించి తన భూమిని తనకు అప్పగించాలని కోరారు. ఏప్రిల్ 17న స్పీడ్ పోస్ట్ ద్వారా వినతి పత్రాన్ని కూడా అధికారులకు పంపినట్లు తెలిపారు.



చేతి పంపులకు మరమ్మత్తులు పూర్తి

- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి
- ఆర్డబ్ల్యు ఏఈ వరప్రసాద్
- నీటి ఎద్దడి సమస్య పరిష్కారం



ములకలపల్లి , ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని మూకమామిడి గ్రామ పంచాయితీ లో ఏనుగప్పయ్య నగర్ గ్రామంలో చేతి పంపు పాడవడంతో గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో ఆ గ్రామాన్ని సందర్శించి త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వెంటనే పూర్తిగా పాడైన చేతి పంపును పరిశీలించి చేతి పంపు మెకానిక్ ను పిలిపించి సోమవారం చేతి పంపును రిపేరు చేయించి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించిన మూకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి. అనంతరం మాట్లాడుతూ వేసవికాలం లో నీటి ఎద్దడి నివారించాలని, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని, వేసవికాలం లో భూగర్భ జలాలు సాధారణ స్థాయి కంటే తక్కువకు తగ్గిపోవడం జరుగుతుందని వాటికి అనుగుణంగా పంచాయతీలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ప్రజలకు మంచినీటిని అందించాలని, ప్రతి ఒక్కరు కూడా మంచినీటిని పొదుపుగా వాడాలని అవసరానికి మించి నీటిని వృధా చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యు ఏఈ వర(ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, చేతి పంపు మెకానిక్ కారం వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయ పల్లె గ్రామానికి
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక

తిరుమలాయపల్లి ఎస్సీ కాలనీ వాసుల ఆహ్వానం



మదనపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

మదనపురం మండలం, తిరుమలయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ వేడుకలకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారిని తిరుమలయపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పెద్దలు మరియు యువకులు ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానం మేరకు విగ్రహావిష్కరణ తేదీ: 9 మే 2026 నాడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ 2వ వార్డ్ మెంబర్‌యస్.మహేష్, 3వ వార్డు మెంబర్ యస్.అరుణరాజు, అడ్వకేట్ మిద్దె కరుణాకర్, టీచర్ గోపాల్, మేస్త్రి లక్ష్మన్న, కె.మధు,ఎస్.కళ్యాణ్, టైగర్ జంగయ్య మాదిగ గారు వీక్రా ఉమ్మడి జిల్లా ఇంచార్జి మహబూబ్ నగర్, వీక్రా వనపర్తి జిల్లా విభాగం నుండి చెన్నకేశవులు,గద్వాలకృష్ణ, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవ జయంతి వేడుకలు



కోయిల్ కొండ ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ

వీరశైవ లింగాయత్ ఆరాధ్య దైవమైన మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి వేడుకలను మండల కేంద్రమైన కోయిలకొండలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల వీర శైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బసవేశ్వరుడు అనుసరించిన మార్గాల్లో వీరశైవ లింగాయత్లు నడుచుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, వీరశైవ లింగాయత్ నాయకులు శేఖర్, నాగరాజు, శివశంకర్ ,రాఘవేందర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం మీ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక


ఎస్సీ సర్పంచులపై చిన్న చూపు!!?

పేరుకే సర్పంచ్!

పెత్తనం మాత్రం అగ్రవర్ణ నాయకులదే.

సంతకాలకే పరిమితమవుతున్న సర్పంచులు





తల్లాడ,ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)::: తల్లాడ మండలంలో 29 గ్రామాలకు గాను 27 గ్రామపంచాయతీలు ఉన్నాయి, దీనిలోని భాగంగా 8 గ్రామపంచాయతీలలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. ఎన్నుకున్నారు బాగానే ఉంది. ఇప్పుడు అసలు విషయం ఏమిటి అంటే,ఈ 8 గ్రామపంచాయతీలలో ఉన్న ఎస్సీ సర్పంచులపై అగ్రవర్ణ నాయకులు పెత్తనం చేస్తున్నారు అనేది మండలంలో ఏ నోట చూసుకున్న గుసగుసలాడుకుం టున్నా రు. ఇందుకు కారణం ఏమై ఉంటుంది? 5 సంవత్సరాలు గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యత నిర్వహించవలసి ఉంటుంది, కానీ అగ్రవర్ణ నాయకులు మాత్రం తమ చేతుల్లోకి లాక్కుంటున్నారు. కేవలం సర్పంచ్ని కుర్చీలో కూర్చోబెట్టడం, సంతకాలు పెట్టడం, ఫోటోలు దిగడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు అనేది సమాచారం.ఎందుకు ఎస్సీ సర్పంచులపై ఇంత వివక్షత. ఈ 8 మంది సర్పంచుల్లో 2 గ్రామ పంచాయతీల సర్పంచులు విద్యా అర్హత కలిగియున్న ప్రయోజనం లేకుండా పోయింది. నేటి సమాజంలో చదువు ఉంటే సరిపోదు, చదువుతోపాటు డబ్బు కావాలి అన్నట్టుగా గ్రామాల్లో నాయకులు వ్యవహరిస్తూ ఉన్నారు. గ్రామంలో ఏ పని చేయాలి అన్న, పని చేపించాలి అన్న నాయకులు దగ్గరకు వెళ్లాల్సిందే, బాంచన్ దొర అంటూ, వారి ముందు చేతులు కట్టుకోవలసిన పరిస్థితి. ఇప్పటికైనా నాయకులారా సర్పంచులపై వివక్షతను చూపించకుండా వారి కర్తవ్యాలను గ్రామాలలో నిర్వర్తించే విధంగా తోడ్పడవలసినదిగా సర్పంచులు అగ్రవర్ణ నాయకులను కోరుకుంటున్నారు. ఇట్లు ఆవేదన చెందిన తల్లాడ మండల ఎస్సీ సర్పంచ్.

మిడ్జిల్ పశువుల సంత వేలం డబ్బులు

చెల్లించని కాంటాక్ట్ రద్దు చేయాలి

పంచాయతీ కార్యదర్శి సాయన్న

పైన చర్యలు తీసుకోవాలి.గ్రామస్తుల పిర్యాదు






జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రం లో ని పశువుల సంత వేలం సందర్భం గా తేది 29/3/2026 నాడు మిడ్జిల్ గ్రామపంచాయతి లో నిర్వహించిన వేలంలో మిడ్జిల్ గ్రామానికి చెందిన రాముగౌడ్ అను వ్యక్తి వేలం లో 19,60,000 లకు వేలం లో సంత దక్కించుకోవడం జరిగింది. 24 గంటల్లో 50 శాతం డబ్బులు చెల్లించి సంత లోకి పోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి,సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్తుల సమక్షంలో మాట్లాడటం జరిగింది.వేలం జరిగి దాదాపు 20 రోజులు అవుతున్న సదరు కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించకపోవడం పంచాయతీ కార్యదర్శి వేలం జరిగిన నాటి నుండి ఈరోజు వరకు అందుబాటులో లేకపోవడం పలు అనుమానాలకు తవిస్తుంది.అని ఈరోజు ప్రజావాణి లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల,జగన్ గౌడ్, రవీంద్ర,గొల్ల జంగయ్య,సురేష్ కుమార్,ప్రభుదాస్,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తమ్మడి కుంట తండ

శివారులో మొక్కజొన్న పంట దగ్ధం



జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలోని తమ్మడి కుంట తండ శివారులో మొక్కజొన్న పంట దగ్ధం.మిడ్జిల్ మండలం వేముల గ్రామ పంచాయతీ తమ్మడి కుంట శివారులో రైతు రవినాయక్ కు చెందిన మొక్క జొన్న పంట ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైంది. సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని 4 ఎకరాల్లో పంట పూర్తిగా కాలిపోవడంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

శ్రీ ధనుర్ బాణా ఆంజనేయ స్వామి

వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు







రామగుండం ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

గోదావరిఖని లో రామగుండం పవర్ హౌస్ గుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీ ధనుర్ బాణా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా దంపతులు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, మన ప్రాంతీయ పవర్ హౌస్ గుట్టపై స్వయంభువుగా వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయం ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని తెలిపారు

కలిసి ఉంటే కలదు సుఖం

పల్లెటూర్లో మించిన ప్రశాంతతే లేదు.

ఆప్యాయతలకు మెట్టినిల్లు పల్లెటూరు..



తల్లాడ, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో వేసవి సాయంత్రపు ప్రశాంత దృశ్యం ఇది. రోజంతా మండే ఎండకు అలసిపోయిన గ్రామ పెద్దలు ఇల్లు ముందున్న మిద్దెపై వరుసగా కూర్చొని సేద తీరుతున్నారు. వారి ముఖాల్లో కనిపించే ఆ నిశ్శబ్దం---పల్లెటూరి జీవితం ఎంత సహజమో చెప్పేస్తుంది.ఇంటి ముందు మట్టి నేల, పక్కన నిలబెట్టిన బైక్, చుట్టూ సాదాసీదా గృహాలు---ఇవి అన్నీ కలిసే గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి. కొందరు పంచె, కొందరు లుంగీతో సాదాసీదాగా కూర్చుని, రోజంతా జరిగిన పనుల గురించి మాట్లాడుకుంటూ సమయాన్ని గడుపుతున్నారు. ఇది కేవలం విశ్రాంతి క్షణం మాత్రమే కాదు---గ్రామంలో అనుబంధాలను బలపరచే సమయం కూడా.వేసవి వేడి తగ్గే వేళ, ఈ మిద్దెలపై కూర్చోవడం గ్రామాల్లో ఒక సంప్రదాయం లాంటిదే. ఇళ్లలో ఉండే ఉక్కపోత కంటే బయట గాలి చల్లగా అనిపిస్తుంది. అందుకే ఈ విధంగా సాయంత్రం సమయాల్లో బయటకు వచ్చి కలిసి కూర్చోవడం, మాట్లాడుకోవడం, నవ్వుకోవడం---ఇవి అన్నీ పల్లె జీవితం అందాన్ని మరింత పెంచుతున్నాయి.ఈ చిత్రం ఒక సాధారణ దృశ్యం కాదు...?? ఇది గ్రామం యొక్క శాంతి, సౌఖ్యం, మనుషుల మధ్య ఉన్న బంధం.

మార్కెట్ యార్డ్‌లో వారి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు.. అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి.




హుజూరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగానిర్వహిం చాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా, చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వానికి ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం

పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గుండేటి సరిత-శివ నూతన గృహ ప్రవేశం.

ముఖ్యఅతిథులుగా హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని ప్రారంభోత్సవం.







హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహం నిర్మాణం పూర్తి చేసిన పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గుండేటి సరిత-శివ నూతన గృహ ప్రవేశం సోమవారం రోజు గృహప్రవేశం చేసిన సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అలాగే వారు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వరంలో ఎన్నో కార్యక్రమాలుచేపడుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మ శాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగెం కృష్ణమూర్తి, కౌన్సిలర్ మేకల తిరుపతి, ఇప్ప కాయలసాగర్ చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మాముసూరి ప్రవీణ్, మాచర్ల నరేష్, రంగు శ్రీనివాస్, (కె.ఆర్) బిక్షపతి మంద, పల్లె సతీష్, ఎండి యాదుల్, శ్రీనివాస్ తదితర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

రాయికల్‌లో కేంబ్రిడ్జ్

స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల మూసివేత

గుర్తింపు లేకుండా తరగతులునిర్వహిస్తున్న సంస్థపై విద్యాశాఖ చర్యలు





రాయికల్, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

రాయికల్ పట్టణంలో కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఆ పాఠశాలను అధివారం మూసివేశారు. గుర్తింపు లేకుండా చిన్నారులకు విద్యాబోధన నిర్వహిస్తున్నట్లు తెలిసి ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే, గత విద్యాసంవత్సరం వరకు రాయికల్‌లో నిర్వహించబడిన కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రస్తుత విద్యాసంవత్సరానికి రామాజిపేట్ గ్రామంలో అధికారిక గుర్తింపుతో కొనసాగుతోంది. అయితే అదే పాఠశాల పాత భవనాన్ని ఉపయోగించి రాయకల్‌లో మళ్లీ "కేంబ్రిడ్జ్ స్కూల్ పేరుతో నిర్వహిస్తున్న పాఠశాల"గా కొంతమంది నిర్వాహకులు అనధికారంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టికి వచ్చింది.ఈ పాఠశాలలో సుమారు 25 మంది నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల విద్యార్థులతో బోధన జరుగుతున్నట్లు పరిశీలనలో తేలింది. సరైనఅనుమతులు, గుర్తింపు లేకుండా పాఠశాల నడపడం విద్యా నియమావళికి విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో అధికారులు పాఠశాలను తనిఖీ చేసి, తక్షణమే మూసివేయాలని ఆదేశించారు. అనంతరం ఆ పాఠశాల కార్యకలాపాలను నిలిపివేయించి, చిన్నారుల భద్రత, విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ, గుర్తింపు లేని పాఠశాలలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే చేర్పించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాలని సూచించారు.విద్యా ప్రమాణాలను కాపాడటంతో పాటు, చిన్నారుల విద్యలో ఎలాంటి లోపాలు రాకుండా ఉండేందుకు విద్యాశాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

హుజూరాబాద్ డంప్ యార్డ్ పై బీజేపీ యుద్ధభేరీ

నిరసనలు, రాస్తారోకోలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయం.

ఉద్యమ కార్యాచరణపై హుజూరాబాద్ నాయకులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ భేటీ.

ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తగిలేదాకా పోరాడండి..డంప్ యార్డ్ ఏర్పాటైతే ప్రజల బతుకులు దుర్భరమే.

ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం..చివరకు పెళ్లి సంబంధాలు కూడా రాని దుస్థితి.

కరీంనగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల ప్రజల దుస్థితిని కళ్లారా చూస్తున్నా.

అవసరమైతే న్యాయ పోరాటానికి సిద్ధం కండి..బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు.





హుజూరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ:

హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలు సహా వివిధ రూపాల్లో ఉద్య మాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటాలనుకొనసాగించేందుకు సిద్ధమవుతోంది. బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులుసోమవారం రోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో భేటీ అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే ఆ పరిసరాల్లో నివసించే ప్రజల బతుకులు దుర్భరంగా మారతాయని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. డంపింగ్ యార్డు ఉంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, హుజూరాబాద్ యువతకు పెళ్లి సంబంధాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. కరీంనగర్ డంపింగ్ యార్డుతో చుట్టుపక్కల ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశానని, అలాంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని అన్నారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళన సహేతుకమైన నేపథ్యంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. ఒక్కసారి ఉద్యమం ప్రారంభిస్తే..వెనకడుగు వేయొద్దని, సర్కార్ దిగొచ్చేదాకా వివిధ రూపాల్లో ఉధ్రతంగా పోరాడుతూనే ఉండాలని చెప్పారు. ఉద్యమ సెగ సర్కార్ పెద్దలకు తాకే దాకా పోరాడాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తానని హామీ ఇచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు, నాయకులు బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు హేళనగా మాట్లాడినాపట్టించు కోవాల్సిన అవసరం లేదని, మన పోరాటాలే వారికి జవాబు కావాలని అన్నారు.అనంతరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై బండి సంజయ్ చాలా సేపు చర్చించారు. ఏరోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలనే అంశంపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్ర పెద్దల వరకు కలిసి నిరసనను తెలియజేయాలని కోరారు. అట్లాగే ఒకవైపు ప్రజాక్షేత్రంలో పోరాటాలను ఉధ్రుతం చేస్తూనే మరోవైపు న్యాయ పోరాటానికి సైతం సిద్ధం కావాలని సూచించారు. తొలుత రేపు హుజూరాబాద్ లో బీజేపీ ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రతిపాదనలపై చర్చించనున్నారు. అనంతరం అదేరోజు హుజూరాబాద్ లో నిరసన కార్యక్రమంచేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయాలని భావిస్తున్నారు.

తీదేడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు పెద్ద ఊరట



చింతపల్లి ఏప్రిల్ 20:(ప్రజా ప్రతిభ)

చింతపల్లి మండలం పరిధిలోని తీదేడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాల్ మార్కెట్ చైర్మన్ శ్రీమతి దొంతం అలివేలు సంజీవరెడ్డి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కలగడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు మద్దతుగా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. రైతులు తమ పంటను మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా అమ్ముకోవడం ద్వారా సరైన ధర పొందగలరని చెప్పారు. అలాగే ధాన్యం తూకం, నాణ్యత ప్రమాణాలు పారదర్శకంగా నిర్వహించబడతాయని హామీ ఇచ్చారు.రైతులు కూడా ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంపై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ గ్రామంలోనే ఈ సదుపాయం కలగడం వల్ల రవాణా ఖర్చులు తగ్గుతాయని, సమయం ఆదా అవుతుందని తెలిపారు. గతంలో ధాన్యం అమ్మకాల విషయంలో ఎదురైన ఇబ్బందులు ఇకపై తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్వో విజయలక్ష్మి, తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపల స్వప్న శేఖర్ రెడ్డి , దేవ్య తండా సర్పంచ్ కొండల్ నాయక్,వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సభ్యులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

పోతీనేనిపల్లిలో,పోస్ట్ ఆఫీస్

నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ఏర్పాటు చేయాలి



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఇప్పటికే ,గ్రామ సభ నిర్వహించడం జరిగిందని, గ్రామస్తుల నుండి ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ కొరకు దరఖాస్తు రావడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంలో ప్రజలను బయటకు రాకుండా ఎప్పటికప్పుడు వాట్సప్ లో కూడా సమాచారం అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పోస్ట్ ఆఫీస్, నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల నుండి డిమాండ్ వస్తుందని నార్కట్పల్లి మండలం,పోతినేని పల్లి గ్రామ సర్పంచ్ ప్రజ్ఞ పురం ఉమా సైదులు,సెక్రెటరీ జి మమత తెలిపారు.

మహాత్మ జ్యోతి పూలే తెలంగాణ బీసీ సంక్షేమ

గురుకుల (బాలుర) పాఠశాలను సందర్శించిన

సీఈఓ గౌతమ్‌రెడ్డి





రాయికల్,ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ప్రజల పాలన–ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీ.సీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాలను సీఈఓ గౌతమ్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను, వంట సామాగ్రి నాణ్యతను, శౌచాలయం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, గ్రామ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ శ్రీహరి, 8వ వార్డ్ మెంబెర్ అనుమల్ల రాజ్‌కుమార్, కారోబార్ రాజేందర్ మహాత్మ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగ ప్రసాద్, డిప్యూటీ వార్డెన్ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలి



రాయికల్, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

రాయికల్ మున్సిపల్ ని అన్నివిధాలుగా అదుకొని అభివృద్ధి చేయాలని అలాగే 11 వ వార్డులో నీటీ ఎద్దడి తీవ్రంగా ఉందని మినీ ట్యాంక్ ఏర్పాటు చెయ్యాలని 1 వా 5వ వార్డు లోని బ్రిడ్జి పని తొందరగా పూర్తి చెయ్యాలని కోరడం జరిగింది. వారంరోజుల్లో రాయికల్ మున్సిపల్ పర్యటనలో సమస్యలు పూర్తిగా అధికారులతో తెలుసుకొని వాటిని తప్పకుండా పూర్తి చేసేలా చూస్తామని ఎమ్మెల్యే తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమం లో 11 వ పుర్రె శ్రీధర్ 12 వార్డు చిన్న ధర్మపురి కౌన్సిలర్లు పాల్గొన్నారు. వారి వెంట ఆశన్న, వేముల లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో బడిబాట కార్యక్రమం



రాయికల్, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

బడి బాట లో బాగంగా ఆదివారం ఎంపీపీయస్ ఆలూరు పాఠశాల నందు అందరికి ఆదర్శంగా గ్రామ 6 వ వార్డు మెంబర్ ద్యావన పెల్లి స్వాతి ఇద్దరు కూతుర్లు సాత్విక, రిత్విక లను ప్రైవేట్ పాఠశాల నుండి తీసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,ఆలూరు లో 4 వ తరగతి,1 వ తరగతి నందు అడ్మిషన్ తీసుకొని చేర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ అందరికి ఆదర్శంగా అన్ని వసతులు వున్న ప్రభుత్వ పాఠశాలలో మొన్న ఉప సర్పంచ్,ఆదివారం వార్డు మెంబర్ తమ పిల్లలను అడ్మిషన్ తీసుకొని చేర్చడం అభినందనీయమని అలగే మిగతా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్ కి పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్ల మహేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅక్కినపల్లి సతీష్ఉపాధ్యాయులు సునీత,సాయికృష్ణ,శృతి ,రమేష్ రెడ్డి ఏ ఏ పి సి చైర్మన్ చిలుక విజయ విద్యాభివృది కమిట్ అధ్యక్ష కార్యదర్శులు చిలుక సంజీవ్,నల్లాల శేఖర్, పాల్గొన్నారు.

కంకర రోడ్డుతో రైతు

మక్కలు రోడ్డుపాలయ్యాయి

గన్నేరువరం, ఏప్రిల్ 20 (ప్రజాప్రతిభ):

గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు చాడ నాగిరెడ్డి సోమవారం తన మొక్కజొన్న పంటను మాదాపూర్ కొనుగోలు కేంద్రానికి తరలించే సమయంలో తీవ్ర నష్టం వాటిల్లింది. గునుకుల కొండాపూర్--జంగపల్లి మార్గంలో కంకర రోడ్డు ఉండటంతో జంగపల్లి వద్ద ట్రాక్టర్ తీవ్ర కుదింపులకు గురైంది.దీంతో ట్రాక్టర్‌లో ఉన్న మక్కలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయి, సుమారు 3 క్వింటాళ్ల మక్కలు దాదాపు 100 మీటర్ల మేర రోడ్డుపాలయ్యాయి. కష్టపడి పండించిన పంట కళ్లముందే నష్టపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు సదుపాయం లేక రైతులు తరచూ ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని మెరుగుపరచాలని ఆయన కోరారు.





అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు బలమైన పౌష్టికాహారం



నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ

నార్కెట్పల్లి మండలం పోతినేనిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి విధిగా ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయని, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిత్యం పిల్లల ఆటపాటలు చూస్తూ విద్యాబ్యాసం చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి వస్తున్న అనేక పోషక ఆహారాన్ని పిల్లలకు అందిస్తూ వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నామని, గర్భిణీలకు అంగన్వాడి కేంద్రం నుండి వారికి ఆరోగ్య రక్షణకు పౌష్టికాహారం అందజేస్తున్నమన్నారు. సరైన సమయంలో అంగన్వాడీ ఉద్యోగస్తులకు జీతం ఇవ్వాలని , టీచర్ శంకరమ్మ, ఆయా యాదమ్మ ,ప్రభుత్వాని కోరారు.

గుర్రంపోడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం యువకుడి మృతి





గుర్రంపోడు ఏప్రిల్ 20 : ప్రజా ప్రతిభ

గుర్రంపోడు మండల కేంద్ర శివారులోని సెసీలేటి వాగు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తెరటిగూడెం గ్రామానికి చెందిన శిరాబోయిన శ్రీకాంత్ (22) మృతి చెందాడుపోలీసుల కథనం ప్రకారం.. తెరటిగూడెం గ్రామానికి చెందిన శిరాబోయిన శ్రీకాంత్ పోచంపల్లి గ్రామానికి చెందిన ఈరటి హరి కృష్ణలు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నల్గొండ నుండి గుర్రంపోడుకు డియో స్కూటీ (టీజీ 07జి 1941) పై వస్తున్నారు. అదే సమయంలో గుర్రంపోడు నుండి నల్గొండ వైపు వెళ్తున్న లారీ (టీ ఎస్ 04 యూ ఏ 9174) డ్రైవర్ సామ ధనంజన్ రెడ్డి వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ సెసీలేటి వాగు వద్ద స్కూటీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో స్కూటీ నడుపుతున్న హరి కృష్ణ ఎగిరి పక్కనే ఉన్న కంపచెట్లలో పడగా, వెనుక కూర్చున్న శ్రీకాంత్ లారీపై పడి అనంతరం రోడ్డుపై పడిపోయారు. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో శ్రీకాంత్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు.మృతుడి భార్య శిరాబోయిన అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్రంపోడు పోలీసులు కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ ధనంజన్ రెడ్డిపై అజాగ్రత్తగా వాహనం నడిపి మరణానికి కారణమైనందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. శ్రీకాంత్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ఉప సర్పంచుల చెక్ పవర్ రద్దు చేయాలి

గుర్రంపోడు ఎంపీడీఓ కు సర్పంచుల వినతి



గుర్రంపోడు ఏప్రిల్ 20 : ప్రజా ప్రతిభ

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల నిర్వహణలో ఆటంకంగా మారిన ఉపసర్పంచుల ఉమ్మడి సంతకం (చెక్ పవర్) విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సోమవారం గుర్రంపోడు మండల సర్పంచులు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచుల మధ్య అధికార విభజన కారణంగా పాలనాపరమైన చిక్కులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నిధుల విడుదల సమయంలో ఉపసర్పంచులకు ఉన్న ప్రత్యేక అధికారాల వల్ల, రాజకీయ విభేదాల నేపథ్యంలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం లేదని వారు పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణలో పంచాయతీల గడువు ముగిసి ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్న తరుణంలో, రాబోయే పంచాయతీ ఎన్నికల కంటే ముందే ప్రభుత్వం ఈ నిబంధనల్లో మార్పులు చేయాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచులకే పూర్తి అధికారాలు కల్పించేలా చట్ట సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, సర్పంచుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కాలభైరవ స్వామి
విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ

పెన్ పహాడ్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి వారి దేవాలయంలో క్షేత్రపాలకుడగు శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ అర్చకులు ఇరువంటి మురళీకృష్ణ శర్మ వెంకట నరసమ్మ ఆధ్వర్యంలో వారి తృతీయ కుమారుడు ఇరువంటి విజయకృష్ణ శర్మ ఇందిర దంపతులు వారి కుమారుడు శరత్ సాయి, కుమార్తె సిరి చందన లు విగ్రహ దాతలుగా, అదేవిధంగా గ్రామానికి చెందిన అర్రెపు సూర్యనారాయణ స్రవంతి దంపతులు దాతలుగా అందజేసిన వినాయక స్వామి, అమ్మవారి వాహనాలైన మూషిక, సింహ వాహనాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమం మూడు రోజుల నుండి అత్యంత భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో నిర్వహించగా సోమవారం స్వామివారి విగ్రహ ప్రతిష్టతో ముగిసింది. ఉదయం నుండి దేవాలయంలో పూజా కార్యక్రమాలలో భాగంగా ఆవాహిత సర్వ దేవత పూజ, యంత్ర ప్రతిష్ట, హోమం, పూర్ణాహుతి, బలిహరణ, కుంభం, నేత్రవిలీనం, స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం పటేల్ వెంకట రంగారెడ్డి (పెన్ పహాడ్), శివరాత్రి లక్ష్మీ శేఖర్ దంపతుల (బాలెంల గ్రామస్తులు) సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని





దర్శించుకుని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఇరువంటి రమేష్ శర్మ, ఇళయరాజ శర్మ, శివరామ శర్మ, సురేష్ శర్మ, వంశీధర్ శర్మ, రంగినేని లక్ష్మీకాంతరావు, రంగినేని మోహనరావు, పేరాల మురళి, జంజిరాల రాము, పేరూరి వెంకటేష్ లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

పెన్ పహాడ్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పించే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మేఘ్య తండా లో చేదెళ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ప్రాముఖ్యతపై అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్నదాతలు కూడా నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఆశించిన ధర రాక తక్కువ ధరకే దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని, రైతులకు అధికారులు ఎల్లవేళలా సహకరించాలని సూచించారు. ఎంతో కష్టపడి పండించిన పంటకు సరైన ప్రతిఫలం దక్కినప్పుడే



రైతు ముఖంలో నవ్వు కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పిఐసి ఆనంద్, సీఈఓ సోమ్లా నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్, ఉప సర్పంచ్ మాలోతు వరలక్ష్మీ వెంకన్న, పెన్ పహాడ్ గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, మాచారం గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి సంజయ్, నాయకులు గాయం కరుణాకర్ రెడ్డి, కొండేటి పవన్, దొంగరి లింగయ్య, గోపాల్, వెంకన్న, పిఎసిఎస్ సిబ్బంది లక్ష్మణ్ సైదులు, రవి, సోమ్ల, తదితరులు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు జన్మదిన
వేడుకల్లో చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకులు

చౌటుప్పల్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)

ఈరోజు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారి 76వ జన్మదిన సందర్భంగా ప్రత్యేకమైనటువంటి పూజలు నిర్వహించే వారి పేరున కేక్ కట్ చేసి ప్రసాద వినియోగం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడుగుల లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వారి పుట్టినరోజు సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకునిగా ఎన్టీఆర్ నాయకత్వంలో పని చేస్తూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో పార్టీని బలోపేతం చేసే ఈరోజు భారతదేశ చరిత్రలో నిలిచిన మహోన్నత వ్యక్తి, ఆ మహా నాయకుని జన్మదిన సందర్భంగా వారు భారత దేశ రాజకీయాల్లో ప్రథమ భూమిక పోషిస్తున్నటువంటి నాయకుడు విజనరీ కలిగిన మహా మనిషి రాబోవు తరాలకు భవిష్యత్తు ఏ విధంగా చూడాలని ముందుగానే ఒక నిర్ణయాత్మకమైనటువంటి ముందుచూపుతో చేస్తున్నటువంటి కార్యక్రమాలకు భారత దేశంలోనే అందరూ నాయకుల్లో ముఖ్య నాయకునిగా పేరు తెచ్చుకున్నటువంటి చంద్రబాబు నాయుడు వారి నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి దేశ రాజకీయ తనకంటూ పట్టుని సాధిస్తూ ముందుకు వెళ్లాలని వీరికి భగవంతుడు ఆయుర్ ఆరోగ్యాలు ఉంచాలని చౌటుప్పల్ మండల శాఖ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా వారికి మంచి జరగాలని కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో చౌటుప్ప మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, వరకల వెంకటేశం గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల పర్వతల యాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, అరగోని అశోక్ గౌడ్, పాశం రఘుపతి, యాట వెంకటేశం, తడక కోటేష్, గోషిక



పాండు, అశోక్ గౌడ్, గోవిందా చారి, కమలమ్మ, ఆకుల శంకరయ్య, అంజిరెడ్డి, సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, గుర్రం యాదగిరి, అంతటి కిష్టయ్య, చౌటుప్పల్ తెలుగు యువత అధ్యక్షులు బొద్దుల గణేష్,, సాయి, లక్కారం వెంకటేష్, సంజయ్ బాబు తదితరు పాల్గొన్నారు....

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 20 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని వహిల్వాన్ పురం. మాందాపురం.నాతాళ్లగూడెం. అక్కంపల్లి.లింగరాజుపల్లి. అరూరు. వలిగొండ గ్రామాలలో ఐకెపి. పిఎసిఎస్.ఎఫ్ పీఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల స్థానిక రైతులు తమ తమ వడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుందన్నారు మధ్యవర్తులు ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు అనంతరం మార్కెట్ యార్డులో చైర్మన్ కార్యాలయం గోదామును



ప్రారంభించారు మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి.షాది ముబారక్.సీఎం రిలీఫ్ ఫండ్.76 చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి జిల్లా అధికారులు రమణారెడ్డి.నాగిరెడ్డి.డీటీ బాలమణి తహసిల్దార్ దశరథ. ఎంపీడీవో జలంధర్ రెడ్డి. ఏపీఓ పరశురాం. అగ్రికల్చర్ అధికారి అంజనీదేవి. ఏపీఎం అంజయ్య. సర్పంచులు బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి దేశబోయిన బాలస్వామి యాదవ్. దంతూరి అండాలు అంజయ్య గౌడ్.మోటే జంగమ్మలింగస్వామి. బొడిగే లింగస్వామి గౌడ్.వినోద నవనీత సంతోషి కావ్య. బాలమణి. బాల నరసింహ హేమలత పరమేష్. గుడిసి రాజేశ్వరి నరసింహ. బుంగపట్ల నీరజ లక్ష్మమ్మ నవనీత శ్రీను. వట్టిపల్లి శ్యామల వనగంటి రజిత బోయ శారద నాయకులు అరూరు వడ్ల మార్కెట్ ప్రారంభోత్సవంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ సీఈఓ కృష్ణ సిబ్బంది సిబ్బంది రైతులు జిల్లా నాయకులు అనదర్ రెడ్డి చిట్టేడి జనార్దన్ రెడ్డి జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి సర్పంచ్ సుక్క ముత్యాలు వార్డు నెంబర్లు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు బండారు నరసింహారెడ్డి గ్రామ శాఖ బుర్ర నరసింహ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

RNI: APTEL 2013/54721
https://prajaprathibha.com
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

తిరందాస్ ధనంజయ సన్మానించిన చౌటుప్పల్ పద్మశాలి సంఘం

చౌటుప్పల్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ మరుద్వీతి,మద్దెలమ్మ వారి దేవాలయంలో 17బి04-2026శుక్రవారం రోజున తెలంగాణ ప్రభుత్వం చే అత్యంత ప్రతిష్టాత్మకమైన గర్ధర్ అవార్డుని స్వీకరించిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తిరందాసు ధనుంజయ వారిని అభినందించి సత్కరించడం జరిగినది.ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం గాను 2026 ఉగాది పర్వదినమున ఈ అవార్డు ని తిరందాసు ధనంజయ వారు అందుకోవడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్లంకి గ్రామ సర్పంచి ఇదం రాధా శ్రీనివాస్ హాజరైనారు.ఇట్టి కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు గోషిక స్వామి,గుర్రం నరసింహ,ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య,,ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్మార్ట్ గా సేవా సమితి అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య,మార్కండేయ దేవస్థానం ధర్మకర్తలు బడుగు శ్రీరాములు,గుర్రం వెంకటేశం,శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ,దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోషిక బాలరాజు,గోశిక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

- క్రీడలకు దగ్గరవండి

ఎస్ఐ అజయ్ కుమార్





నడిగూడెం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

డ్రగ్స్‌కు దూరంగా ఉండి క్రీడలకు చేరువైతే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించవచ్చని మండల ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కత్రం కబడ్డీ లీగ్ సీజన్--1 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు వ్యక్తిలో మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, అసోసియేషన్ మండల అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి కరుణాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్, బహుజన నాయకుడు పాతకోట్ల శ్రీను, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నవీన్, రిటైర్డ్ పీడీలు హనుమంతరావు,హభిబుద్దిన్, పీడీలు నవీన్, ప్రకాశ్, నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

14 ఏళ్లు నిండిన బాలికలకు

హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్



పెన్ పహాడ్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

14 ఏళ్లు నిండిన 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెచ్ పి వి టీకికరణ కార్యక్రమాన్ని సోమవారం మండల పరిధి దోన పహాడ్- అనాజిపురం గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల) నందు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చాలామంది మహిళలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారని, హెచ్ పి వి టీకా (హ్యూమన్ పాపిలోమా వైరస్) మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ తో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లను నివారించడంలో ఎంతో అద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. 37 మంది బాలికలకు వ్యాక్సినేషన్ చేసినట్లు డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి అనూష, ఆరోగ్య విస్తరణాధికారి తాడూరి వెంకన్న, సూపర్వైజర్లు పూలమ్మ, వెంకయ్య, ధనమ్మ, ఏఎన్ఎం సిబ్బంది, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని తాకిన హుజురాబాద్ డంపింగ్ యార్డు సెగ

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు

పెద్ద సంఖ్యలో వినతుల వెల్లువ

హుజూరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ:





హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం తలపెట్టిన చెత్త నుండి శక్తి తయారీప్లాంట్ ను ప్రజల ఆరోగ్య దృష్ట్యా వెంటనే రద్దు చేయాలని కోరుతూ, సోమవారం రోజు ప్రజావాణిలో కరీంనగర్ కలెక్టర్ చిత్ర జైన్ ను వివిధ గ్రామాల ప్రజలు మూడు బస్సులు, పది కార్లలో అధిక సంఖ్యలో తరలి వెళ్ళి దరఖాస్తులు అందించి విన్నవించారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హుజూరాబాద్ కు సంబంధం లేని డంపింగ్ యార్డ్ ను నిర్సపల్లి కేంద్రంగా ఏర్పాటు చేస్తూ దానిలో వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్ ల చెత్త, ఏడు మున్సిపాలిటీల చెత్తను తరలించి హుజూరాబాద్ మండల ప్రజల ఆరోగ్యాన్ని, పంట పొలాలను నాశనం చేసే డంపింగ్ యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్లాంట్ రద్దు అయ్యేవరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తా మని హెచ్చరించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి డంపింగ్ యార్డు రద్దు ప్రకటన చేయాలని అంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, గుడిపాటి జైపాల్ రెడ్డి, సరిత జైపాల్ రెడ్డి, పుల్లూరీ ప్రభాకర్ రావు, చందుపట్ల జనార్ధన్, సర్పంచ్ లు కట్కూరి మల్లారెడ్డి, కలవల సంపత్, వేల్పుల రత్నం, కొలిపాక సమ్మయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తునికి సమ్మయ్య, బెల్లి రాజయ్య, ఎల్లయ్య, తులసి లక్ష్మణ మూర్తి, తొగరు బిక్ష పతి, కాయిత రాములు, మండల యాదగిరి, బత్తుల రాజలింగం, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, సందెల వెంకన్న, రామ్ రాజేశ్వర్, కెఆర్ బిక్ష పతి, డిష్ రమేష్, బండ కిషన్, కొలిపాక సారయ్య, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అరూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు

కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ ఏప్రిల్ 20 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూర్ గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునే విధంగా ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ం

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న..

రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం వెంకటం పల్లి, మర్రిపల్లి గ్రామాలలో ఈరోజు నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వస్త్రాలను అందించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఆడ తల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల మంజూరు ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గృహప్రవేశ సమయంలో లబ్ధిదారుల ఇంటికి వచ్చి ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఒకే దశలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మొన్నటి రోజు ఎకరం వరకు రైతు భరోసా పంపిణీ చేశామని నేను కాటారంలో జరిగే సభ ద్వారా మరోసారి రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

నూతన భవనంలోకి, తంగళ్ళపల్లి

తహసిల్దార్ కార్యాలయం: ప్రారంభం

ప్రారంభించిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్.



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండలంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నాగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గారి అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూలత వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయ పాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విస్తృత స్థలంలో సౌకర్యవంతమైన వాతావరణంలో నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తిచేసుకుని అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతయుతంగా వ్యవహరించి ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగ్గం, తహసిల్దార్ విజయప్రకాష్ రావు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ వివిధ గ్రామాల సర్పంచులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం లోనూ ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
Praja Pratibha News
మంగళవారం
21 ఏప్రిల్ 2026

4లక్షల 25 వేల రెండు ఎల్ ఓసిలను మంజూరు చేయించిన: రాష్ట్ర ప్రభుత్వ విప్





వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని గూడెం గ్రామానికి చెందిన సేనీగారం దిలీప్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రత్యేకమైన చికిత్స అందించ వలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వ నుండి 2 లక్షల 50వేల రూపాయలు, మరియు కరీంనగర్ పట్టణంలో రామ్ నగర్ కు చెందిన ఆశని రాజారాం రెడ్డి కి 1 లక్ష 75000 రూపాయలు అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున,ఆర్థిక సాయం గా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులు మంజూరి చేపించారు. కాగా ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాల ముగింపు: వేములవాడ



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా వేములవాడ అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమాన్ని ఇన్చార్జి అధికారి సిహెచ్ సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వారం రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ రూపాల్లో ప్రజలకు అవగాహన కల్పించామని, అలాగే వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 101 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మరియు స్థానిక ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీకి సన్మానం

ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు





హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ:

సోమవారం రోజు ధర్మారం పరిధిలో ఉన్న శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో చైర్మన్ ముద్దమల్ల రవీందర్ అలాగే పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ,మహిమాన్వితమైన దుబ్బ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ అలాగే పాలకవర్గం వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలుఅష్టైశ్వర్యాలు ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థించారు. దేవస్థానానికి వచ్చేటటువంటి భక్తులకు ప్రజలకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలనిదేవస్థానం ఇంకా మరింత అభివృద్ధి పథంలో ముందుకు పాలకవర్గం తీసుకువెళ్లాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఎంఏసీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్, అశోక్, నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో (ఇందిరమ్మ) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనుల పరిశీలన

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా, ప్రభుత్వ విప్ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లక్ష్యం.

యుద్ధ ప్రాతిపదికన పేదల ఇళ్ల నిర్మాణం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.



వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం పనులను వేగవంతం చేస్తుంది. ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మిస్తున్న (ఇందిరమ్మ) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి సోమవారం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న బ్లాకులను సందర్శించిన ఆయన అక్కడ విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిరంతర పర్యవేక్షణలో పనులు శరవేగంగా సాగుతున్నాయని చైర్మన్ పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులను సిమెంటు, ఇసుక మిశ్రమం నుంచి ఫినిషింగ్ పనుల వరకు ప్రతి దిశలోనూ నిబంధనలు పాటించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పనుల పురోగతిని వివరించగా వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ, జిల్లా నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు కౌన్సిల్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, కౌన్సిలర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ నాయకులకు డీసీసీలో కీలక బాధ్యతలు

అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి




గన్నేరువరం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలో మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు కీలక స్థానాలు లభించాయి. ఈ కమిటీ జాబితాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ప్రకటించారు.జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా నందగిరి రవీంద్రాచారి నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా ముస్కు ఉపేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. అధికార ప్రతినిధిగా అల్వాల కోటి ఎంపికయ్యారు. కార్యదర్శులుగా గొంటి సంతోష్, కనకం కుమార్, పొట్ట శ్రీనివాస్, గట్టు తిరుపతి గౌడ్ నియామకం పొందారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొత్తగా నియమితులైన నాయకులను అభినందించారు. పార్టీ జిల్లా కమిటీలో చోటు దక్కించుకున్న నాయకులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ప్రజలకు చేరువగా ఉండి మంచి పనులు చేయడం ద్వారా వారి విశ్వాసాన్ని మరింతగా పొందాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి...

సుందరగిరిలో ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ శిరీష రెడ్డి..

శ్రీమూర్తి శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్..



చిగురుమామిడి, ఏప్రిల్20 ప్రజా ప్రతిభ

దశాబ్దాల కాలంగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న పేదల ఆశలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీమూర్తి శ్రీనివాస్ అనే ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు సోమవారం పండుగ వాతావరణంలో గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై



రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష రెడ్డి మాట్లాడుతూ పేదల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ,అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం అభినందనీయమని చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సర్పంచ్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఇందిరమ్మ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్,వార్డు సభ్యులు గిరబోయిన రవి, నాంపల్లి శిరీష సురేష్,ఆలయ డైరెక్టర్ గందే రాజయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ శ్రీమూర్తి రాజు, పలువురు వార్డు సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గద్దల కాలనీలో తీరనున్న నీటి కష్టాలు బోర్ మంజూరు చేసిన ఎంపీ కడియం కావ్య

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో హరిపిరాలలో అభివృద్ధి పనులు వేగవంతం

అభివృద్ధిలో గ్రామస్థులంతా భాగస్వాములు కావాలి హరిపిరాల కాంగ్రెస్ శ్రేణుల పిలుపు

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 20, (ప్రజా ప్రతిభ):


తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామ పరిధిలోని గద్దల కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఎంపీ నిధుల నుండి బోర్ మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో, హరిపిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఈ బోర్ మంజూరైంది. ఈ సందర్భంగా హరిపిరాల గ్రామ ప్రజల తరపున మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తరపున ఎంపీ కడియం కావ్య కి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తిగ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇప్పటికే కేటాయించిన నిధులతో జరుగుతున్న వివిధ పనులు కూడా త్వరలోనే పూర్తి అవుతాయని నాయకులు వెల్లడించారు. అలాగే గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను కూడా త్వరగా పూర్తి చేసే బాధ్యతను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీసుకుంటుందని వారు హామీ ఇచ్చారు. గ్రామస్థుల సహకారం కోరుతూ “హరిపిరాల గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని, మీ అందరి తోడ్పాటుతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందాం” అని నాయకులు పిలుపునిచ్చారు. అందరి కృషితో హరిపిరాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

నవ్యాంధ్ర శిల్పికి నీరాజనం ఘనంగా
నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం పాలకుర్తి నేత పంజాల రాజేందర్
విజనరీ లీడర్‌కు జన్మదిన శుభాకాంక్షలు
హన్మకొండలో ఉత్సాహంగా పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు
అపర చాణక్యుడికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలి
వేడుకల్లో పంజాల రాజేందర్ ఆకాంక్ష



తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 20, (ప్రజా ప్రతిభ):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు హన్మకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పంజాల రాజేందర్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పంజాల రాజేందర్ మాట్లాడుతూ... "అపర చాణక్యుడు, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆ దేవుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలి. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆయన చేతుల్లోనే సాధ్యమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతిపథంలో దూసుకుపోతుందని" ఆకాంక్షించారు.హన్మకొండలోని కార్యకర్తలు వెంకటేశ్వర్లు మాధురి వీరన్న, గుద్దేటి లెనిన్ బాబు, ముప్పిడి ఉమా మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల ప్రజలు, అభిమానులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పోషణ పక్వాడ'తో ఆరోగ్యకర భవిష్యత్తు

అంగన్వాడి వైద్య పోషణ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్న.
సర్పంచ్ గూగులోత్ ఝాన్సీ నరేష్ నాయక్.





మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లా తండా గ్రామపంచాయతీ పరిధిలో బోడగుట్ట తండాల్లో అంగన్వాడి పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీక్లా తండా సర్పంచ్ గూగులోత్ ఝాన్సీ నరేష్ నాయక్, ఎంపీఓ హరీష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రేమ జ్యోతి,విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలు ఉన్న ఆహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరి చేరవని, ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఎంత బరువు ఉన్నారో చూసి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని, సప్లిమెంటరీ పోషకాహార నిపుణులచే అవగాహన కల్పించాలని,కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి పోషకాహార ఆహారం తీసుకోవాలని, పిల్లలు గర్భిణీలు బాలింతలు కౌమార దశలోని బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, గుగులోత్ నీల, స్కూల్ హెడ్మాస్టర్ రమణ, పంచాయతీ కార్యదర్శి లెనిన్, అంగన్వాడి టీచర్లు, స్వప్న, వాణి, జ్యోతి, సునీత, అంగన్వాడి ఆయా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిజం అజెయమైంది

మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ప్రజలపై సాగుతున్న దోపిడీ పీడన అణిచివేతలను సమూలంగా మార్చేది కమ్యూనిజం మాత్రమేనని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మహబూబాబాద్ లోని లైన్స్ క్లబ్ భవన్ లో సోమవారం నిర్వహించారు.వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు పూనమ్ ప్రభాకర్ ఈ జనరల్ బాడీకి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రంగారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతం పై పెట్టుబడిదారీ సమాజం సామ్రాజ్యవాదులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి కమ్యూనిస్టు సిద్ధాంత అనుకూల ప్రజానీకంపై కక్ష కట్టి చట్ట దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రాజ్యం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన విప్లవోద్యమాన్ని దేనిని అన్నారు. ప్రభుత్వాల విధానాల అమలుతో పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలు పెద్ద ఎత్తున పెరిగిపోతున్నాయని అన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం పాలకవర్గ పార్టీల వద్ద లేదని మార్క్సిస్టు సిద్ధాంత వెలుగులో సమ సమాజం ఏర్పడితేనే శాశ్వత పరిష్కారం ఉంటుందని ఆయన అన్నారు. పీడిత ప్రజలు తమ విముక్తి కోసం వర్గ పోరాటాలలో సమీకృతుల ఏ సమయానికి కమ్యూనిస్టు విప్లవ నిర్మాణాలు చురుకుగా ఉండాలని అన్నారు. అందుకోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో నీటిలో చావ వలే ఉండాలని ఉద్బోధించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ సాయం చిన్న చంద్రన్న మాట్లాడుతూ ప్రజలు ఉద్యమించటానికి సిద్ధంగా ఉన్నారని మనం వారికి చైతన్యయుతమైన నాయకత్వం వహించడమే మార్గము అన్నారు. అందులో భాగంగా ప్రజాసంఘాలను పోరాటాలను



ఏకన సమీకరించాలని కోరారు. అందుకోసం విశాల ఐక్య ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. మే 11న ఇల్లందులో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిల భారత ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట అంచనా వేసి మాస్ లైన్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. దోపిడి పీడనకు గురవుతున్న ప్రజలు విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి ఉమా గాని సత్యం బిళ్ళ కంటి సూర్యం బి నరసింహారావు తదితరులు ప్రసంగించారు. వివిధ గ్రామాల నుండి హాజరైన కార్యకర్తలను మాట్లాడిస్తూ వారి నుండి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది. ముందుగా అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆవుల కట్టయ్య ఈక బిక్షం బూర్గుల మోష అడ్డూరి రాజు మైదం పాణి, కత్తుల కొమరయ్య ధార లింగయ్య, మూయబోయిన భద్రక్క వీరెల్లి కొమరయ్య నేరేళ్ల బలరాం బోయిన ఉప్పలయ్య నరేష్ అజయ్ సురేష్ గౌతమ్ నందీశ్వర్ ఈ సమావేశంలో ప్రసంగించారు.

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు
అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత



మహాబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటించేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ 9441471624 నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.రాష్ట్రంలో, జిల్లాలో ప్రస్తుత కాలంలో ఉష్ణోగ్రతలు అధికం గా నమోదు అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వడదెబ్బకుగురయ్యే అవకాశం కలదని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారి మాట్లాడుతూ వడ దెబ్బకు గురైనప్పుడు శరీరంలోని లవణాలు నిర్జలీకరణ స్థితి ఏర్పడి నీరసం, తలనొప్పి, వాంతులు, నాలుక ఎండిపోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పళ్ళుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని అన్నారు. సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలని ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదని తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, మత్తు పానీయాలు తీసుకోరాదని,ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 11 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఓ ఆర్ యెస్ ద్రావణం ను ఒక లీటర్ పరిమాణం గల శుభ్రమైన పాత్రను తీసుకొని ఒక లీటర్ పరిశుభ్రమైన నీటితో ఒక ఓ ఆర్ యెస్ పాకెట్ ను పూర్తిగా కలిపి తయారు చేసే విధానాన్ని సమావేశం లో ప్రత్యక్షం గా చేసి చూపించడం జరిగింది.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం,ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవని అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని అన్నారు.పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని దీని కొరకు జిల్లా ప్రజలు ఎటువంటి వివరాలకైనా 9441471624 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమశీలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ లు కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సుపెర్వైజర్ పుష్పలతా, రాజేందర్, అశ్విని,అరుణ,ఆరోగ్య కార్యకర్తలు, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ గురువు శ్రీ మహాత్మా
బసవేశ్వర జయంతి వేడుకలు

రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్.





మహాబూబాబాద్ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ అనుమతితో విశ్వగురు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి (అక్షయ తృతీయ) సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వర లింగాయత సాంప్రదాయ స్థాపకుడని సమానత్వం న్యాయం భక్తికి బలమైన ప్రతిపాదకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన
సంక్షేమ సంక్షేమ వారోత్సవాలు

పిల్లలతో కలిసి భోజనం చేసిన
జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యాసంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి, మహబూబా బాద్ జిల్లా గూడూరు మరిమిట్టా మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం (బాలికలు) లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు,ఈ వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, డైట్ నేను ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని,విద్యతోపాటు క్రీడా మానసిక వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇప్పించాలని, సమ్మర్ క్యాంపు ల ద్వారా పిల్లలకు క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు,పిల్లల యొక్క విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా అత్యాధునిక వినూత్న రీతిలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సూచించారు,అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారీ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని తెలిపారు,కలెక్టర్ వెంట గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాస్ లైన్‌కు రాజీనామా..

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అశోకన్న వర్గంలో 50 కుటుంబాలు చేరిక.

కండువా కప్పి ఆహ్వానించిన.

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న.





మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

జిల్లాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్‌కు చెందినపలువురు నాయకులు,కార్యకర్తలు సోమవారం రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అశోకన్న వర్గంలో చేరారు.మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న ఆధ్వర్యంలో సట్ల యాకన్న, జాటోత్ బిక్షపతి తదితర నాయకులతో పాటు సుమారు 50 కుటుంబాలు న్యూడెమోక్రసీ పార్టీలోకి చేరాయి. కొత్తగా చేరిన వారికి అశోకన్న పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోకన్న మాట్లాడుతూ, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి స్ఫూర్తితో సాగుతున్న ప్రతిఘటన పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.భూమి, భుక్తి, విముక్తి కోసం న్యూడెమోక్రసీ పార్టీ చేపడుతున్న పోరాటాలను చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఇక చేరిన నాయకులు సట్ల యాకన్న, జాటోత్ బిక్షపతి మాట్లాడుతూ, మాస్ లైన్ సిద్ధాంతాలు తమకు నచ్చకపోవడంతో రాజీనామా చేసి అశోకన్న నాయకత్వంలోని న్యూడెమోక్రసీ పార్టీలో చేరామని తెలిపారు. ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, ఏఐకేఎంఎస్ నాయకులు ఇరుగు నాగన్న, దేవులపల్లి నర్సిరెడ్డి, భాగ్యలక్ష్మి, పి వై ఎల్ నాయకులు గణేష్, పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు . పార్టీలో చేరిన వారు.భానోత్ వీరన్న, ధారంగుల వెంకన్న, బోయిని యాకయ్య, బానోతు సర్దార్ లాల్, లాకావత్ బాల్యా, సభావట్ బిచ్చ, భూక్య బాలు, మాలోతు నరేష్, ధరంగుల సురేష్, మారేష్ , శ్రీను, ఓర్సు సైదులు, ధరంగుల సంపత్, యకేష్, తమిడ్ శెట్టి రాములు, బోయిని ఉప్పలయ్య, ఎస్.కె పాషా, పునపురి సోమయ్య, భుక్య శ్రీను, దేగడి రామ తార, కందు మల్ల ప్రమీల, దారిపల్లి లక్ష్మి, నవీన్ , హర్ష, జల్లి శ్రావణి, జల్లి ప్రశాంత్, చుక్క వినయ్, సంగీతారావు, గుగులోతు దేవి, బుగులవత్ నరేష్, సునీత, చిత్రం అశోక్, పానుగంటి రాజు, సట్ల ప్రశాంత్, సట్ల సంతోష్, లాకావత్ బాల్య, లాకావత్ మంగ్య, బానోతు క్రాంతి కుమార్, సట్ల రమక్క, భోగ శ్రావణి, అక్కినపల్లి ఉమా, వార్త రమేష్, కురవి ప్రసాద్, సాగర్, పోతుగంటి పెట్టయ్య, సోమరపు శారద, బుర్ర స్వరూప, బాలాజీ, సోమన్న, ఓరుగంటి పవన్, ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల మలేష్, ఓర్సు నరసింహ, ఓర్సు మహేష్, లు చేరారు.

అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి .



మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్లలో సమస్యల పరిష్కారానికై ఏఐటియుసి అంగన్వాడీ బాట కార్యక్రమం ప్రారంభించగా, ఈ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులోని నందమూరి నగర్ అంగన్వాడి సెంటర్ ను ఏఐటీయూసీ బృందం పర్యటించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి 18వ వార్డు కౌన్సిలర్ రేశపల్లి నవీన్ లు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల మరియు హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.చాలీచాలని జీతాలతో టీచర్ల హెల్పర్లకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు .అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు కొన్ని అంగన్వాడీ సెంటర్లలో హెల్పర్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలన్నారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల మరియు చిన్న పిల్లల ఆరోగ్యాల రక్షణకై అధిక నిధులు అంగన్వాడీ సెంటర్లకు కేటాయించి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ల మరియు హెల్పర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ లో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించగా,అంగన్వాడీ బాట కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్, అంగన్వాడి టీచర్ల మరియు హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు చిర్ర లక్ష్మీనరసమ్మ మరియు అంగన్వాడి టీచర్లు కీసర సౌమ్యశ్రీ మెహముద సరిత ఏఐటీయూసీ నేతలు వెలుగు శ్రావణ్ ఆబోతు అశోక్ తండా శ్రీనాథ్, పాల్గొన్నారు.

సుధనపల్లి గ్రామం స్ఫూర్తిదాయకంగా నిలవాలి

ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా సిరోల్ మండలం సుధనపల్లి గ్రామంలో ఈరోజు రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామ రక్షణ, గంజాయి నిర్మూలనతో యూవత శ్రేయస్సుకు ప్రతీకగా నిలిచిన "--మన ఊరు మన బాధ్యత"అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ ముఖ్య అతిధిగా , తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ , మరిపెడ సీఐ పవన్ కుమార్, సీరోల్ ఎస్.ఐ సంతోష్ పాల్గొని గ్రామ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో సుధనపల్లి గ్రామ ప్రవేశం నుంచి గ్రామంలోకి జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ స్వయంగా హెల్మెట్ ధరించి గ్రామ సర్పంచ్, ప్రజలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై స్పష్టమైన సందేశాన్ని అందించారు.అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మరిపెడ సీఐ పవన్ కుమార్ రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు గురించి యువతకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వీడియోలు, అవగాహన పాటలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ...సుధనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా మూడు కీలక తీర్మానాలను గ్రామం లో పాటిస్తునందుకు సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, గ్రామ భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాన్ని వ్యసన రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న సహకారంతో 150 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు వంపిణీ చేయడం పై ఎస్పీ గ్రామ సర్పంచ్ ను అభినందించారు.సైకిల్ వినియోగదారులకు రేడియం స్టిక్కర్లు అందించారు.. గ్రామ యువతకు, స్కూల్ పిల్లలకు క్రీడా సామగ్రి వంపిణీ చేసి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించారు.గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం అందించిన వారికి ?5000 వరకు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించి ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించారు.గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం చేసిన కృషిని జిల్లా ఎస్పీ గారు ప్రశంసించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను పాటిస్తూ సుధనపల్లిని సురక్షిత, ఆరోగ్యకర,మత్తుమందుల రహిత గ్రామంగా మార్చేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

రాష్ట్ర పవర్ లిఫ్టింగ్

పోటీల్లో పద్మం గోపాల్ ప్రతిభ



మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మహబూబాబాద్‌కు చెందిన పద్మం గోపాల్ ప్రతిభ చాటారు. 2026 సంవత్సరానికి నిర్వహించిన ఈ పోటీలలో 66 కేజీ కేటగిరీ మాస్టర్స్-2 విభాగంలో పాల్గొన్న ఆయన అద్భుత ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ విజయంతో మహబూబాబాద్ పట్టణానికి కీర్తి తీసుకువచ్చారు. స్థానికులు, క్రీడాభిమానులు ఆయనను అభినందిస్తున్నారు.

ఘనంగా మేరా భవాని మాత వేడుకలు

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 20.





బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో శోక్లా తండా గ్రామంలో సోమవారం లంబాడా కులస్తులు మాలోత్ ప్రభాకర్, మమత పార్వతి దంపతులు తమ ఇష్ట దైవం ప్రతి సంవత్సరం అక్షయ తదియ లక్ష్మీ నరసింహ స్వామి ఇష్టమైన రోజు కృత్తిక నక్షత్రము హిందూ వారం శ్రీ వెంకటేశ్వర స్వామి మేరా భవాని ఉత్సవ విగ్రహాలను పురోహితులు నవీన్ శర్మ సమక్షంలో గ్రామంలో ఊరేగింపు చేస్తూ ఉత్సవాలను తండావాసులు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు మండలంలోని నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని తమ ఇష్ట దైవాన్ని కొలిచారు.ఉత్సవ విగ్రహాలను గ్రామంలో అన్ని వీధుల్లో భూజాలపై పల్లకిపై ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తండా నాయకుడు తేజావత్ రామచంద్రనాయక్ కుటుంబ సభ్యులు,ఇతర నాయకులు బాణోతు రాందాసు నాయక్,బాణోత్ రాజేష్ నాయక్,హరి నాయక్,మంగిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాకుసుమం వెంకట్రాం

నర్సయ్య సేవలు చిరస్మరణీయం

మాజీ ఎంపీపీ వెంకట స్వామి.

40 ఏళ్ల అక్షర యజ్ఞం వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి .

సమ్మిగౌడ్.

గురువంటే చీకటి వెంకట్రాం నర్సయ్య.

మండల గౌడ సంఘం నాయకులు .





మహబూబాబాద్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

అక్షరమే ఆయుధంగా, విద్యాబోధనే శ్వాసగా నాలుగు దశాబ్దాల పాటు విద్యాక్షేత్రంలో అలుపెరగని సేవలు అందించిన విద్యావేత్త, అజాతశత్రువు చీకటి వెంకట్రాం నర్సయ్య (జీవశాస్త్ర ఉపాధ్యాయులు)కు కేసముద్రం మండల గౌడ సంఘం నాయకులు సోమవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 'ఆత్మీయ సన్మాన సభ'లో ఆయనను శాలువాలు, పూలమాలలతో ముంచెత్తారు.ఈ సభలో మాజీ మండల అధ్యక్షులు పెరంబుదురు వెంకటస్వామి ,గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు మాట్లాడుతూ .చీకటి వెంకట్రాం నర్సన్న చీకటిని చీల్చి వెలుగును ప్రసాదించేవాడే గురువు..అలాంటి పేరును సార్థకం చేసుకుంటూ, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన మహోన్నత వ్యక్తి చీకటి వెంకట్రాం నర్సయ్య.40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఆయన కేవలం పాఠాలు చెప్పలేదు, క్రమశిక్షణతో కూడిన పౌరులను తీర్చిదిద్దారు.గురుదేవోభవ' అనే మాటకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనం. వృత్తి పట్ల ఆయన చూపిన నిబద్ధత, విద్యార్థుల పట్ల చూపిన వాత్సల్యం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం. ఆయన పదవీ విరమణ పొందుతున్నారంటే అది కేవలం విద్యా రంగానికి ఒక సాంకేతిక విరమణ మాత్రమే, కానీ మన హృదయాల నుండి, సమాజ సేవ నుండి ఆయనకు ఎన్నటికీ విరమణ లేదు.నర్సయ్య తన శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను.సమాజ హితం కోసం ఆయన సలహాలు మాకు ఎప్పుడూ దిశానిర్దేశం కావాలి." అని అన్నారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మాజీ సర్పంచ్ కన్న యాకన్న గౌడ్,అల్లం వెంకన్న,వెంకన్న ముదిరాజ్,కే సముద్రం గ్రామీణ మాజీ సర్పంచ్ కేజీఎస్ఎస్ అధ్యక్షులు రడం వెంకన్న గౌడ్,ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ బండారు గోపమ్మ దయాకర్ గౌడ్, ప్రముఖ విద్యావేత్త మోడెం రవీందర్ గౌడ్, కేజీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి వేలాద్రి గౌడ్, పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొని నర్సయ్యను ఘనంగా సన్మానించి, వారి సేవలను వేనోళ్ల కొనియాడారు..

ఆదివాసుల భూ సమస్య పరిష్కరించాలి..

ప్రజాదర్బార్లో కలెక్టర్‌కి వినతి పత్రం
అందజేసిన గొండ్వాన సంక్షేమ పరిషత్...

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ..



ఏజెన్సీ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఆదివాసులు భూములను సాగు చేస్తూ ఉన్నప్పటికీ వాళ్లకి ఎలాంటి హక్కు కల్పించడం లేదని అధికారులపై గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మండిపడ్డారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయం లో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదర్బార్ లో ఈ మేరకు విరతి పత్రం అందజేశారు . వివరాలను సోమవారంవెంకటాపురం లో మీడియాకు విడుదల చేశారు.ఈ సంధర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ కలెక్టర్ దివాకర్ ను కలసి, ఏజెన్సీ ప్రాంత భూ సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగింది.అనంతరం జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ ఆదివాసులు ఏళ్ల తరబడి భూమిని సాగు చేస్తున్నప్పటికీ, ఫారెస్ట్ అధికారులు ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో ఈ భూమిపై గిరిజనేతరులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన వాళ్లని ఎదుర్కొని ఈనాడు ఆ భూమిని సాగు చేసే క్రమంలో, ఫారెస్ట్ అధికారులు ఇది మా భూమి అంటూ చెప్పడం విడ్డూరం అన్నారు. వాడగూడెం (జి)సర్వే నెంబర్ 27 లో దాదాపు 140 ఎకరాలు రెవిన్యూ భూమి ఉన్నప్పటికీ,ఆ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవ చేశారు.అదే సర్వే నెంబరు 27 భూమిలో గిరిజనేతరులకు పహాని రికార్డులు ఎంటర్ చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు దిక్కులు చూస్తున్నారా..అని ఆయన మండి పడ్డారు. ఫారెస్ట్ భూములలో అనేకమంది గిరిజనేతరులు అక్రమ పట్టాలు పొందుతుంటే చోద్యం చూస్తున్నారు తప్ప, వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తేల్చి చెప్పాలని సవాల్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసుల భూ సమస్యపై ఫారెస్ట్ అధికారుల వైఖరి మార్చుకోకపోతే త్వరలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఆదివాసికి సాగు చేసే హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తురస చంటి,కొమరం భీం కాలనీ ఆదివాసులు రమేష్, సంతోష్, లక్ష్మయ్య రాజేష్, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో వరి ధాన్య
కొనుగోలు కేంద్రం స్థల పరిశీలన





బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 20.

బయ్యారం మండలం గంధంపల్లి--కొత్తపేట గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని పిఐసి ప్రత్యేక అధికారి శ్రీను బాబు,సీఈఓ సురేందర్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా స్థల పరిస్థితులు రహదారి సౌకర్యాలు,నిల్వ ఏర్పాట్లు,తేమ నుండి రక్షణ చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకునే విధంగా అన్ని సదుపాయాలు కల్పించాలని ఇన్చార్జి చల్లా సురేష్ ఉదయ్ లకు సూచించారు.అలాగే ధాన్యం కొనుగోలు జరగడంతో పాటు, పారదర్శకంగా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. గంధంపల్లి--కొత్తపేట ప్రాంత రైతులందరూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ స్థల పరిశీలనలో వరిధాన్య కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

జంగాలపల్లి బాలికల మినీ
గురుకులం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వెంకటాపురం నూగురు ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ



ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లి మినీ గురుకుల బాలికల పాఠశాలలో, 2026- 27 విద్యాసంవత్సరానికి ఆంగ్ల మాధ్యమంలో, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ములుగు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ హరిసింగ్ నాయక్, మినీ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ జే, సుజాత ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ఆరు సంవత్సరాల బాలికలకు అవకాశం కలదు. ఖాళీల వివరాలు 1వ తరగతిలో 30 సీట్లు, బ్యాక్లాగ్ సీట్లు రెండవ తరగతిలో 9 సీట్లు, మూడవ తరగతిలో మూడు సీట్లు, నాలుగవ తరగతిలో ఒక్క సీటు, 5వ తరగతిలో నాలుగు సీట్లు, ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. అర్హత గల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. అర్హులైన విద్యార్థినులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈనెల 20 -4 -2026 నుండి మే నెల 5- 5, -2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వాజేడు, వెంకటాపురం మండలాల విద్యార్థినులకు, ఈ అవకాశం వుందని తెలిపారు. ప్రవేశాలలో మొదటి ప్రాధాన్యత స్థానిక మండలాలలోని, విద్యార్థులకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు....బి ఆధార్ కార్డు, డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్, కులం, ఆదాయం సర్టిఫికెట్స్, పాస్ ఫొటోస్ నాలుగు, తీసుకొని పాఠశాలలో సంప్రదించగలరు. ఎంపిక విధానం, డ్రా చేయబడును. ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కలదు. నోటు పుస్తకాలు, బెడ్ షీట్స్, దుస్తులు టెక్స్ట్ బుక్స్, తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కల బాలికల విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా తేదీలలోపు ధ్రువీకరణ పత్రాలతో, పూర్తిచేసిన దరఖాస్తులను పాఠశాల పనిదినాలలో అందజేయాలని నిర్వాహకులు కోరారు.

అట్టహాసంగా ప్రారంభమైన
కత్రం ఫౌండేషన్ కబడ్డీ లీగ్-2026



నడిగూడెం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో సోమవారం రాత్రి కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ లీగ్--2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకలు క్రీడాభిమానుల ఉత్సాహ నడుమ అట్టహాసంగా జరిగాయి.మండల పరిధిలోని శ్రీరంగాపురం మరియు రామాపురం జట్లు తొలి పోటీల్లో తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో రామాపురం కబడ్డీ జట్టు ప్రతిభ కనబరిచి, మూడు పాయింట్ల తేడాతో విజయం సాధించింది.ఈ లీగ్ పోటీలురెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. స్థానిక క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విజన్ స్కూల్ విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శన

పోలీస్ శాఖ విధులపై అవగాహన, ప్రేరణ కలయిక

వెంకటాపురంనూగూరు ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ...



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని, విజన్ స్కూల్ ఆధ్వర్యంలో, విద్యార్థులకు సామాజిక అవగాహన కల్పించే భాగంగా, సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి 10:00 గంటల వరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులను సాదరంగా ఆహ్వానించి, పోలీస్ వ్యవస్థలోని వివిధ విభాగాలు, వారి విధులు, బాధ్యతలు గురించి సమగ్రంగా వివరించారు.పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ విభాగం, నుంచి ప్రారంభించి, ఇతర శాఖల పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపిస్తూ, కేసుల నమోదు, విచారణ ప్రక్రియలు, ప్రజల భద్రతకు తీసుకునే చర్యలు వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించారు. పోలీస్ శాఖలో ఉన్న వివిధ హోదాలు, నియామక విధానం, వారి బాధ్యతల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి రావు రోడ్ సేఫ్టీ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, చట్టాల పట్ల గౌరవం వంటి ముఖ్యమైన విషయాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, లక్ష్య సాధనపై, ప్రేరణాత్మక సందేశాలను అందించారు.చివరిగా విద్యార్థులతో ఎస్ఐ పరస్పర చర్చ నిర్వహించి, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పోలీస్ శాఖ విధులు, కేసుల విచారణ, చట్ట అవగాహన, ప్రజల భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీస్ వ్యవస్థపై సమగ్ర అవగాహన పొందడమే కాకుండా, సమాజానికి బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి అవసరమైన విలువలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజన్ స్కూల్ వ్యవస్థాపకులు బహుబలేంద్రుని వెంకట రామారావు మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం విజయవంతంగా నిర్వహించారు.

అట్టహాసంగా ప్రారంభమైన
కత్రం ఫౌండేషన్ కబడ్డీ లీగ్-2026

నడిగూడెం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో సోమవారం రాత్రి కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ లీగ్--2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకలు క్రీడాభిమానుల ఉత్సాహ నడుమ అట్టహాసంగా జరిగాయి.మండల పరిధిలోని శ్రీరంగాపురం మరియు రామాపురం జట్లు తొలి పోటీల్లో తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో రామాపురం కబడ్డీ జట్టు ప్రతిభ కనబరిచి, మూడు పాయింట్ల తేడాతో విజయం సాధించింది.ఈ లీగ్ పోటీలురెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. స్థానిక క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక



పెన్ పహాడ్, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకను మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రదాత, గొప్ప విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో నిమగ్నమవుతూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాయిరాల వంశీ, షేక్ అలీ సాహెబ్, ఉప్పల సోమయ్య, కుంచం లక్ష్మీ నారాయణ , కుంచం శ్రీను, చనగాని మల్లయ్య, ధరావత్ రవి, సైదమ్మ , లక్ష్మి, జాను, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

లంక భూముల్లో ఇసుక మాఫియా దందా భగ్నం..

జేసీబీలు, ట్రాక్టర్ సీజ్!
- కలెక్టర్ ఆదేశాలతో అధికారుల దాడి... గోదావరిలో అక్రమ పనులకు బ్రేక్
- గిరిజన రైతుల పోరాటానికి ఫలితం... యంత్రాలను పోలీస్ స్టేషన్‌కు తరలింపు



వెంకటాపురం/నూగూరు, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):
ములుగు జిల్లా గోదావరి లంక భూముల్లో సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై అధికార యంత్రాంగం గట్టిగా స్పందించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టి, రోడ్లు వేస్తున్న రెండు జేసీబీలు, ఒక ట్రాక్టర్‌ను అధికారులు సీజ్ చేసి వెంకటాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అంకన్నగూడెం ట్రైబల్ ల్యాండ్ ఫార్మింగ్ కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో గోదావరి మధ్యనున్న లంక భూముల్లో గత 50 సంవత్సరాలుగా రామచంద్రపురం, అంకన్నగూడెం, వీరభద్రారం గ్రామాలకు చెందిన గిరిజన రైతులు సాగు చేస్తున్నారు. అయితే గిరిజనేతరులకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా 35 ఎకరాలకు పైగా పట్టాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ భూముల్లో సుమారు 2.77 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికార పార్టీ నాయకుల అండదండలతో అనుమతులు తీసుకున్నారని గిరిజన రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా గిరిజనులు అడ్డుకుని పోరాటం కొనసాగిస్తున్నారు.ఇటీవల ఏటూరు నాగారంలో జరిగిన ప్రజా దర్బార్‌లో గిరిజన రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, అక్రమ పట్టాలు రద్దు చేయాలని, ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ మైనింగ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఘటనాస్థలానికి పంపించారు. అక్కడ రోడ్డు పనులు నిర్వహిస్తున్న రెండు జేసీబీలు, ఒక ట్రాక్టర్‌ను సోమవారం సాయంత్రం సీజ్ చేశారు.సీజ్ చేసిన వాహనాలను వెంకటాపురం పోలీస్ స్టేషన్‌కు రాత్రి వేళ తరలించినట్లు సమాచారం. గిరిజన రైతుల హక్కుల పరిరక్షణ కోసం మరిన్ని చర్యలు తీసుకునే అవకాశముంది.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 20(ప్రజా ప్రతిభ)(వరిగుంతం ఆకుల పెంటయ్య)

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో లిఅదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 74 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి

మధ్యాహ్న భోజనం నుంచి, పారిశుద్ధ్య, మరుగుదొడ్లు సమగ్ర తనిఖీ.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 20(ప్రజాప్రతిభ)(వరిగుంతం ఆకుల పెంటయ్య)

పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనారిటీ బాలికల పాఠశాల, మరియు వసతి గృహమును మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రాధిక భూపతి రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఉపాధ్యాయునులతో కలిసి లిజిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు , పారిశుద్ధ్యం మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు.వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అదే విధంగా, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల ను పరిశీలించి, మరుగుదొడ్లకు డోర్ల మరమ్మత్తుల పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత ఉపాధ్యాయులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





వృత్తిని దైవకార్యంగా భావించి
కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి

అని బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 20(ప్రజా ప్రతిభ)(వరిగుంతం ఆకుల పెంటయ్య)

మెదక్ జిల్లా లో ని కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరఫున నిర్వహించినబసవేశ్వర 893 వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తిఅనే బసవన్న గారి సందేశం నేటికీ కాలానుగుణ ఔచిత్యాన్ని చాటి చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా .లింగాయత్ సమాజం




అధ్యక్షుడు లింగన్న గారి మల్లప్ప గౌరవ అధ్యక్షులు పి.డి ఆనందం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం కోశాధికారి ప్రభు కుమార్ శెట్టి శ్రీకాంత్ తప్ప సత్తటి సందీప్ కుమార్ తదితరులు వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ
మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 20(ప్రజా ప్రతిభ)(వరిగుంతం ఆకుల పెంటయ్య)


రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి





కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మెప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగులకు జన్మదినోత్సవ సత్కారం



నడిగూడెం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సిరిపురం గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు చిలకల గురులింగం జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న మండలంలోని పెన్షనర్లు అందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల కార్యదర్శి ఎల్. బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షుడు అలుగుపల్లి అప్పారెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

2027 -పూర్తిగా డిజిటల్ జనగణన కలెక్టర్

ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్స్ శిక్షణలో సంపూర్ణ అవగాహనతో , జనగణన విజయవంతం చేయాలి .

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.





మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 20(ప్రజా ప్రతిభ)(వరిగుంతం ఆకుల పెంటయ్య)

2027 – డిజిటల్ జనగణన అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్,అన్నారు కౌడిపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్లకు జనగణన–2027 నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలన్నారు ఈ శిక్షణ మూడు రోజులు పాటు కొనసాగుతుందని ప్రశ్నలు సమాధానాల రూపంలో జనగణన కు సంబంధించివారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ సంబంధిత ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు

దళారులను నమ్మి
మోసపోవద్దు ప్రారంభించిన కొనుగోలు

కేంద్రాల వద్దనే ధాన్యమును

విక్రయించాలి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి





మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)(వరిగుంతంవరిగుంతం ఆకుల పెంటయ్య)

ప్రభుత్వం ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాలనే వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాడు కొల్చారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి కొల్చారం. వరిగుంతం. తదితర గ్రామా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాలలోనే వడ్లను విక్రయించుకునేందుకు రైతులు సహనం పాటించాలని, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకే ప్రభుత్వం రైతుల నుండి వడ్లను కొనుగోలు చేస్తుందని ఆమె వెల్లడించారు అలాగే రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర ఏ గ్రేడ్, బి గ్రేడ్ ధర ప్రకటిస్తూ రైతుల నుండి వరి ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు, రైతుల వద్ద నుండి సేకరించిన ధాన్యానికి 24 గంటల లోపల రైతుల ఖాతాలలో కొనుగోలు చేసిన ధాన్యం యొక్క డబ్బులను జమ చేయడం జరుగుతుందని. ఆమె ప్రకటించారు ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులందరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాల్సిందిగా సునీత లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా సంబంధిత శాఖల అధికారులు వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

బాలమేళాతో చిన్నారుల్లో సృజనాత్మకత బలోపేతం

ధూళిమిట్ట మండల అంగన్వాడి సూపర్వైజర్ రేణుక

కొండాపూర్ లో ఘనంగా బాల మేళా





మద్దూరు ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని కొండాపూర్ అంగన్వాడి కేంద్రంలో బాల మేళా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ 3 నుండి 6 ఆరు సంవత్సరాల పిల్లలను ప్రీ స్కూల్ లో నమోదు చేసి వారిలో సృజనాత్మకతను బలోపేతం చేయడంతో పాటు అభ్యసన స్థాయికి దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆరనెజేషన్ నవత, ఉమా,కొండాపూర్, హన్మతండా, దుబ్బతండా సర్పంచులు సుప్రియ సుమంత్, లలిత శ్రీనివాస్, పాల్త్య రమేష్, మూడు గ్రామాల ఉప సర్పంచులు,డాక్టర్ గౌతమి,గ్రామ పంచాయతీ కార్యదర్శులు వేణు,స్వప్న, ఏ ఎన్ ఏం జ్యోతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు శారద,మమత,భాగ్యలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

మూడు కల్యాణాలకు భద్రాచల

తలంబ్రాలు అందించిన చరిత్ర రామకోటిది

భద్రాచల కళ్యాణం తర్వాత గజ్వేల్, రాంసాగర్, బూర్గుపల్లిలో జరుగును

ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం

రామకోటి రామరాజు ప్రతి సంవత్సరం తలంబ్రాలు అందిస్తున్నారు



గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

శ్రీరామనవమి తర్వాత 15రోజులకు 3 ప్రాంతాలలో సీతారాముల కళ్యానాలు తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహిస్తారు. భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలతో ఈ కళ్యానాలు జరగడం విశేషం. ఈ ఆచారం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కళ్యానానికి భద్రాచల నుండి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి అందిస్తున్నా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ తలంబ్రాలు భద్రాచల దేవస్థానం వారు ఊరికే ఇవ్వరు. రామకోటి సంస్థ వారు శ్రీరామనవమికి గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి లక్షల మంది భక్తులచే శ్రీరామ నామాన్ని స్మరింప జెపిస్తూ క్వింటాల్ల కొద్ది వడ్లను ఓలిపించి గోటి తలంబ్రాలుగా తయారుచేపించి భద్రాచలం రామయ్య కళ్యాణనికి అందిస్తున్నారు. గత 4సంవత్సరాలనుండి రామకోటి సంస్థ గోటి తలంబ్రాలను అందిస్తుంది కాబట్టి తిరిగి రామకోటి సంస్థ భక్తికి మెచ్చి ప్రతి సంవత్సరం 100కిలోల ముత్యాల తలంబ్రాలును సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థానం ఘనంగా సన్మానించి అందజేస్తుంది. అక్కడ అందజేయగానే నేరుగా ఇక్కడకు తీసుకొచ్చి 15రోజుల తర్వాత కళ్యాణం జరిగే గజ్వేల్, రాంసాగర్, బూర్గుపల్లి ఈ 3 ప్రాంతాల కమిటీ వారికి అందజేసిన పిదప గ్రామ, గ్రామాన కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న భక్తులకు రామకోటి రామరాజు అందజేసి రామభక్తిని చాటుకుంటున్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశం ఘనంగా

లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జడ్పీటీసీ తీగల

తిరుమల్ గౌడ్, సర్పంచ్ ఐరేని నర్సయ్య





కామారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

దోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇద్దరికి ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన నూతన గృహంలో లబ్ధిదారులు పెద్ది రేవంతి –చందు, పిన్నమ్ మాధవి –రాజు దంపతులకు గృహప్రవేశం శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ హాజరై దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలను అందజేసి ఆశీర్వదించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి, పేదలకు గూడు సౌకర్యం కల్పించామని నాయకులు తెలిపారు. గ్రామంలో ఈ గృహప్రవేశం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, పెద్ది రేవతి చందు, కుమ్మరి రాజు, షమ్మీ, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ పరిశుభ్రతపై కఠిన చర్యలు

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)

మోర్తాడ్ పట్టణంలో పరిశుభ్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రటరీ సైఫుద్దీన్ శానిటేషన్ సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన స్వయంగా ఫీల్డ్‌లోకి వెళ్లి చెత్త సేకరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ, మోర్తాడ్ పారిశుధ్య కార్మికులు మరియు సిబ్బంది సమన్వయంతో చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో ఎక్కించి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మోర్తాడ్ పట్టణంలో స్వచ్ఛతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు. నియమాలను ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రతి గల్లీలో సమయానికి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మోర్తాడ్ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను డస్ట్‌బిన్‌లోనే వేయాలని సూచించారు. అలాగే పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పరిశుభ్రత పాటించడం అనేది కేవలం వ్యాధులను నివారించడం మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలను పెంపొందించుకోవడమే లక్ష్యమని అన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని ఈ-వేస్ట్‌ను బయట వేయకుండా, ఉదయం వచ్చే చెత్త బండిలోనే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సైఫుద్దీన్ గ్రామపంచాయతీ సిబ్బంది రాజ్ కుమార్, ఎజాస్, లక్ష్మణ్ తో పాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



లింగపూర్ అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ డే





మద్దూరు ఏప్రిల్20, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని లింగాపూర్ గ్రాడ్యుయేషన్ డే మరియు ఈసీసీడే లింగాపూర్ ఫస్ట్ సెంటర్ల5,6 నిండి పిల్లలు తో అంగన్వాడీ నుండి ఫస్ట్ సెంటర్ కు వెళ్లే పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్లు రేణుక, పుష్పలత, ఉమాదేవి, సిఆర్పి ఉమా,సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గర్భిణీ బాలింతలు పిల్లల తల్లిదండ్రుల అంగన్వాడి టీచర్ జ్యోతి, ఆయాలు మణెమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలో కేంద్రంలో

గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు





గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

మర్కుక్ మండల కేంద్రంలోని పాములపర్తి గ్రామంలోని సెకండ్ అంగన్వాడి సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే ని టీచర్ బి సుజాత, ఆయా శాంత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ మరియు వార్డ్ మెంబర్లు శ్రీనివాస్ , దండు కరుణాకర్ , ప్రీ స్కూల్ పిల్లలు , తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో నిర్వహించిన ఈ వేడుకలలో ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. కుల, మత, లింగ, వర్గ, వర్ణ భేదాలకు వ్యతిరేకంగా బసవేశ్వర చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. అందుకే ఆయనను విశ్వ గురువుగా, గొప్ప దార్శనికుడిగా, సంస్కారవాదిగా ప్రపంచం కీర్తిస్తుందని గుర్తు చేశారు. మహనీయుల ఆలోచన విధానాలతో నేడు మనమంతా ముందుకు సాగితే సమాజం సత్వర అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వీరశైవ సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ, రుద్రభూమి ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నర్సయ్య, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వీరశైవ సమాజ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి బస్వరాజ్, ప్రతినిధులు సిద్ధి రాములు, రాజు, సంతోష్, నాగరాజు, సదాశివ్, కాశీనాథ్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ రిజర్వేషన్‌కు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు


జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)

మహిళ రిజర్వేషన్ పైన బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ కు ఎప్పుడు కూడా వ్యతిరేకం కాదు అని, మహిళా రిజర్వేషన్ పేరుతో బిజెపి చేస్తున్న నియోజకవర్గాల పునర్విభజనకు మాత్రమే వ్యతిరేకమని నగేష్ రెడ్డి అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఉత్తర భారతదేశం,దక్షిణ భారతదేశం మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుంది అని, 2023లో మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిందని, బిజెపికి మహిళలపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్న 543 పార్లమెంటు స్థానాలలో మహిళ రిజర్వేషన్ను అమలు చేయాలని నగేష్ రెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా దక్షిణ భారతంలో ఉన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని గమనించిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో పూర్తిగా వివరించడం జరిగిందని, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ఈ బిల్లును వ్యతిరేకించడం జరిగింది అని, గ్రామీణ స్థాయిలో సర్పంచ్ లకు,ఎంపిటిసి, జడ్పిటిసి, 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, గతంలో సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బిజెపి పార్టీ వ్యతిరేకించిందని, సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని ఆలోచనతో ఎప్పటినుండో ఈ బిల్లును ముందుకు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ప్రయత్నించారన్నారు.2023లో మహిళ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలిపిందని కానీ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ మహిళా రిజర్వేషన్ పేరుతో కుట్రలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తుందని దీనిని దేశ, జిల్లా ప్రజలందరూ గమనిస్తున్నారని నగేష్ రెడ్డి అన్నారు. 543 పార్లమెంట్ స్థానాలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విధంగా బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని అంతేగాని కుట్రలు చేస్తూ రాజ్యాంగాన్ని ఖూనీ చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదు అన్నారు.కావున బిజెపి ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని అంతేకానీ కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తే కోరుకునేది లేదు అని నగేష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుతో బిజెపి వ ప్రభుత్వం దేశాన్ని బలహీనం చేసే విధంగా కుట్రలు చేస్తున్న విధానాన్ని గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి భక్తపల్సలం , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కౌడపు శరత్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేంద్ర గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్ ,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు అపర్ణ,తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి 91 ఫిర్యాదులు





నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్‌కు నిప్పు పెట్టిన దుండగులు



నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ఆర్మూర్ఆలూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామంలో గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సర్పంచ్ తోగర్ల భూషణ్, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర వెంటనే ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. అనంతరం ఎంపీడీఓ గంగాధర్, మాక్లూర్ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు

26వ రోజు దీక్షకు మద్దతు వెల్లువ

- కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లపై వెంటనే చర్చలు జరపాలి

- దీక్ష శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపిన ప్రజాప్రతినిధులు

సారపాక, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):



కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కుందూరు పెద్దిరెడ్డి, అవినీడి నరసయ్య, బొంత కిషోర్, ఉప్పరపల్లి మోహన్, ఐటీసీ బీఎంఎస్ అధ్యక్షుడు బిజ్జం అశోక్ రెడ్డి తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.దీక్షలో పాల్గొన్న కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, షేక్ యాకుబ్ పాషా, ఆకిని సర్వేశ్వరరావు, జేఏసీ సభ్యులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

సదాశివుని గుట్ట, శ్రీ సదాశివ

దేవాలయ 21వ రథోత్సవము

- పాల్గొన్న టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):



సదాశివపేట మండలం కోల్మూరు గ్రామంలో సదాశివుని గుట్ట, శ్రీ సదాశివ దేవాలయ 21వ రథోత్సవము కార్యక్రమంలో నిర్మలా జయప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మరియు సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్లు కూన సంతోష్ వనిత, అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, మోహన్, రాములమ్మ లక్ష్మయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఏటిగడ్డ సంఘం నర్సింలు, నాయకులు బిట్ల ప్రేమ్, పిల్లోడు విశ్వనాథం, గుండు రవి, ఎగమామిడి రవి, కోల్మూరు గ్రామ పెద్దలు సుభాష్ రెడ్డి, మాణిక్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ధనరాజ్ , మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దౌర్జన్యం హద్దుమీరింది 8 ఎకరాల తోట ధ్వంసం

- ప్రహరీ కడియలు, పైపులైన్, డ్రిప్ సిస్టమ్ పగులగొట్టి విధ్వంసం

- ప్రాణభయం ఉందంటూ కలెక్టర్‌కు రైతు విన్నపం

వలిగొండ, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో దౌర్జన్య ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన కొమ్మిడి రాంరెడ్డి (తండ్రి: సత్తిరెడ్డి)కు చెందిన 8 ఎకరాల తోటను కొందరు వ్యక్తులు రాత్రివేళ ధ్వంసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.రాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్లు 131, 111, 112లో ఉన్న 8 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు కొనుగోలు చేసి, తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. అనంతరం ఆ భూమిలో తోటను ఏర్పాటు చేసి సాగు చేస్తున్నట్లు తెలిపారు.అయితే, ఆదివారం రాత్రి కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా తోటలోకి ప్రవేశించి, చుట్టూ ఉన్న సుమారు 200 ప్రహరీ కడియలను విరగొట్టడమే కాకుండా, పైపులైన్, డ్రిప్ ఇరిగేషన్, ఫిల్టర్ సిస్టమ్‌ను కూడా ధ్వంసం చేసినట్లు ఆరోపించారు. గతంలో కూడా తనపై ఇలాంటి దాడులు జరిగాయని, అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఇటీవల పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుందామని పంచాయతీ ఏర్పాటు చేసినప్పటికీ, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. అదే రోజు రాత్రి ఈ ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు.“ఆ సమయంలో నేను అక్కడ ఉంటే ప్రాణాపాయం జరిగేదని భావిస్తున్నాను. నాకు ప్రాణభయం ఉంది. అధికారులు వెంటనే స్పందించి నన్ను రక్షించి, న్యాయం చేయాలి” అంటూ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వలిగొండ ఎస్‌ఐలకు రాంరెడ్డి విన్నపం చేశారు.ఈ ఘటనపై అనుమానం ఉన్న కొందరి పేర్లను కూడా ఆయన మీడియా ద్వారా వెల్లడించినట్లు సమాచారం.



వడ్ల కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

- మధ్యవర్తుల జోక్యం లేకుండా ప్రభుత్వం ద్వారానే కొనుగోలు

వలిగొండ, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని తమ ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని ఆయన సూచించారు.మండలంలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి, అరూరు, వలిగొండ గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ వడ్లను సమీపంలోనే నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సహకార సంఘాల ద్వారా కొనుగోలు జరగడం వల్ల రైతులకు లాభం కలుగుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.అనంతరం మార్కెట్ యార్డులో చైర్మన్ కార్యాలయం, గోదామును ప్రారంభించారు. మండల వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల కింద 76 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, జిల్లా అధికారులు రమణారెడ్డి, నాగిరెడ్డి, డీటీ బాలమణి, తహసీల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఏపీఓ పరశురాం, అగ్రికల్చర్ అధికారి అంజనీదేవి, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



పేటలో భక్తిశ్రద్ధలతో బసవ జయంతి వేడుకలు

- బసవేశ్వరుడు చూపిన సద్గుణాలు, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలి

- బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

సదాశివపేట పట్టణంలో బసవ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురు బసవేశ్వరుడు సమాజానికి అందించిన సమానత్వం, సత్యం, నీతి విలువలు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం చౌకిమఠంలోని బసవేశ్వర భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. తరువాత రాజు, వినోద్ ఆధ్వర్యంలో ఎర్ర బజార్‌లోని బసవ భవన్‌లో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరై, భక్తి వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడు చూపిన సద్గుణాలు, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు చీల మల్లన్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, ఇతర సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

తాగునీరు, పారిశుధ్యం విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత..

నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు..

ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే భూములు సేకరించాలి..

గ్రామ కంఠాల పరిధిలోని ఇండ్ల నిర్మాణ అనుమతుల్లో సాంకేతిక ఇబ్బందులు తొలగించండి..

గడ్డపోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కసరత్తు..

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం



పటాన్చెరు, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు. బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్.టి.పి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ, జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని.. నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

మహాత్మ బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

బీరంగూడలో ఘనంగా మహాత్మా బసవేశ్వరుడి 893వ జయంతి వేడుకలు



అమీన్పూర్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

సమాజంలో అంటరానితనం, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడని, ఆయన సూచించిన విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.మహాత్మ బసవేశ్వరుడి 893వ జయంతిని పురస్కరించుకొని.. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో గల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12వ శతాబ్దంలోనే కులం మతం వర్ణ వివక్షత లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటిచెప్పిన గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో.. తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, అదే స్ఫూర్తితో బీరంగూడలో 12 అడుగుల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాయమే (శరీరం) కైలాసమని చాటి శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం నియోజకవర్గం అధ్యక్షులు జగదీష్, సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.



గీతంలో ఎన్.సీ.సీ.పై అవగాహన

పటాన్చెరు, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ ఆధ్వర్యంలో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీ.సీ) క్యాడెట్లకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.సీ.సీ.లోని పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు.ఈ సమావేశంలో, వార్షిక శిక్షణా శిబిరం (ఏటీసీ), గణతంత్ర దినోత్సవ శిబిరం (ఆర్డీసీ) తల్ సైనిక్ శిబిరం (టీఎస్సీ) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) శిబిరంతో సహా వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్.సీ.సీ. అధికారి, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా, క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరాన్ని అంచనా వేయడం, క్షేత్ర సంకేతాలు, నిర్ధారిత సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను పరిచయం చేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావనను పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్రను ఈ సందర్భంగా ప్రముఖంగా తెలియజేశారు.ఎన్.సీ.సీ. శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్ కు మాత్రమే పరిమితం కాదని, బాధ్యతాయుతమైన, ఆత్మవిశ్వాసం గల పౌరులుగా తీర్చిదిద్దే పరివర్తనాత్మక అనుభవాలను అందిస్తుందని ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది.అసోసియేట్ ఎన్.సీ.సీ. అధికారి లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ సీనియర్ క్యాడెట్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



సంగారెడ్డి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి డీసీసీ, టీజిఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు. గ్రామ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్, వార్డు మెంబర్లు పత్తి అనసూయ, బండరాజు, పడకండి శ్రీకాంత్ మరియు పెద్దాపూర్ గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, నరహరి, రంగని శివకుమార్, రంగని కిరణ్ గౌడ్, చక్రపాణి, నల్ల రమేష్, వడ్ల నిరంజన్, అలివాద అరుణ్, ఎండి అశ్వక్, సల్మాన్, మక్సుద్, ఎం రవి, అఖిలేష్ గౌడ్, రాకేష్ గౌడ్, అంతం గారి సంతోష్, శ్రావణ్ కుమార్, హరి ప్రసాద్, రంగని మల్లేశం, సార సతీష్ కుమార్ తదితరులు బీఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారికీ నిర్మలా జగ్గారెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ తోపాజి అనంత కిషన్, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు మగ్దూం పటేల్, కంబాలపల్లి భారతమ్మ బాబు, ఆంజనేయులు, పెద్దాపూర్ ఉపసర్పంచ్ సందీప్, గ్రామ అధ్యక్షుడు బండ అరుణ్, బిక్షపతి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశ కార్యక్రమం

- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ – జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులోని బస్వాపురం మల్లమ్మ- మల్లయ్య, విజయలక్ష్మి- జగదీశ్వర్ ల యొక్క ఇందిరమ్మ ఇంటికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి వల్ల ఆందోల్ – జోగిపేటలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా నిర్మాణం పూర్తి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ మాధురి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ రేఖ ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పేట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల నామినేషన్లు దాఖలు



సంగారెడ్డి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

సదాశివపేట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల పదవులకు అభ్యర్థులు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు.
నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నాయి.1.మునిపల్లి సత్యనారాయణదమున్సిపల్ మాజీ చైర్మన్2.మహమ్మద్ రహమత్‌తంద్రి: అబ్దుల్ అజీజ్3.
సుల్తానాభర్త: వాజీద్,4.ఎగమామిడి అనంతమ్మభర్త: చంద్రయ్య.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధికి కలిసి పనిచేయాలని అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ రాంరెడ్డి, పట్టణ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్పర్సన్ రేణుక చిరు, పట్టణ కౌన్సిలోర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య నీరాజనం

నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిష్య బృందం మెప్పు

అమీన్‌పూర్,ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

శ్రీ వైష్ణవి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నీరాజనం, డాన్స్ ఐకాన్ అవార్డు ప్రదాన కార్యక్రమం ఆదివారం త్యాగరాజు గాన సభలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ కళలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.అమీన్‌పూర్ బీరంగూడ ప్రాంతానికి చెందిన శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులు నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ శిక్షణలో అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందించారు. శిష్యబృందం సాంప్రదాయ నాట్య భంగిమలు, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమం ముగింపులో శ్రీ వైష్ణవి ఆర్ట్ థియేటర్స్ నిర్వాహకులు నాట్యాచార్యులు అంజయ్య గౌడ్‌తో పాటు ఆయన శిష్యులను జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కళాభిమానులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఓం శ్రీ సాంప్రదాయ హోమ్
ఫుడ్స్ ఘనంగా ప్రారంభోత్సవం





బి. ఎన్.రెడ్డి నగర్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)

బి.యన్.రెడ్డి నగర్, టీచర్స్ కాలనీలోని బి.డి.రెడ్డి గార్డెన్ లేన్ లో నిర్వాహకులు జమ్ముల అనిత నూతనంగా ఏర్పాటు చేసిన ఓం శ్రీ సాంప్రదాయ హోమ్ ఫుడ్స్ ని సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓం శ్రీ సాంప్రదాయ హోమ్ ఫుడ్స్ ను మొదటిసారిగా బి.యన్.రెడ్డి నగర్ లో సరికొత్త వంటకాలతో నూతనంగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సాంప్రదాయ ఆహారాల వైపు ప్రజలు మళ్లీ మొగ్గు చూపాలనే ఉద్దేశంతో నేటి ఆధునిక జీవనశైలిలో ఫాస్ట్ ఫుడ్లకు అలవాటు పడిన ప్రజలు మళ్లీ సాంప్రదాయ ఆహారాల వైపు అడుగులు వేయాలనే నేపథ్యంలో మాయి ఓం శ్రీ సాంప్రదాయ హోమ్ ఫుడ్స్ ని తీసుకు రావడం జరిగిందని తెలిపారు . పల్లెలో మాత్రమే కాకుండా నగరాల్లో కూడా ఫుడ్ స్టాల్స్ ప్రత్యేకంగా ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. తమ వద్ద పలు రకాల స్వీట్స్, పిండి వంటలు సరసమైన ధరలకు లభిస్తున్నాయని వివాహ శుభకార్యాలకు ఆర్డర్లపై సప్లై చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్ఆర్ఐ ప్యాకింగ్, క్యాటరింగ్ సౌకర్యం కూడా తక్కువ ధరకే చేయడం జరుగుతుందని కాలనీ వాసులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్, సంతోష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అల్క అండాలమ్మ,,అల్క శంతోష్ రెడ్డి, స్థానిక మహిళలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శంకర్ పల్లి పట్టణంలోని పలు
ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత..

మండల ట్రాన్స్కో ఏఈ. ప్రదీప్ కుమార్..

శంకర్ పల్లి; ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ /సురేష్



శంకర్ పల్లి పట్టణంలోని విద్యుత్ తీగలను తగులుతున్న చెట్ల కొమ్మలు కత్తిరింపు, వివిధ పనుల కారణంగా శంకర్ పల్లి సెక్షన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిరుపవేయబడుతుందని మండల ట్రాన్స్కో ఏ ఈ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఉదయం11:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలోని అయ్యప్ప రెడ్డి గూడ కాలనీ, సాయి కాలనీ, దండు వెంచర్, మల్లారెడ్డి వెంచర్, హనుమాన్ నగర్, చేవెళ్ల రోడ్డు కమర్షియల్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కాగా మూడు గంటల నుండి ఐదు గంటల వరకు హైదరాబాదు రోడ్డు కమర్షియల్ ఏరియా, ఎస్ఎం కాలనీ, మైనారిటీ కాలనీ, బి వి ఆర్ గార్డెన్, రెడ్డి కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయంలో తమకు సహకరించాలని కోరారు.

తుంకుంట బస్ స్టాప్
వద్ద చలివేంద్రాలను ప్రారంభించిన

మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్



మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 20)ప్రజా ప్రతిభ)

శామీర్‌పేట: గ్రేటర్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 300వ డివిజన్ తుంకుంట పట్టణంలో సోమవారం రాజీవ్ రహదారిపై బస్ స్టాప్ ల వద్ద వెళ్లే బాటసారులకు, ప్రయాణికులకు మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్,చల్లని మంచి నీరు, తోపాటు ఈరోజు మజ్జిగ పంపిణీ చేశారు. తీవ్రమైన వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని దాహం తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రహదారులపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి తాగునీరు, , మజ్జిగ వంటి శీతల పదార్థాలు అందించడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ప్రయాణికుడి దాహం తీర్చడం లక్ష్యంగా ఈ సేవ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.స్థానిక ప్రజలు ఇటువంటి సేవా కార్యక్రమాన్ని చేసినందుకు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మొన్నే బిక్షపతి, టి ఆర్, రవీందర్ గౌడ్, బ్రహ్మచారి, జి మహేష్ జి సుధాకర్, బి వెంకటేష్, మన్నె రాజు , ఈ కార్యక్రమంలోనాయకులు ప్రజలు ఆనందంతో మంచినీరును అందించిన మహానుభావునికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు.

బి.ఎన్ రెడ్డి నగర్‌లో "లీ లైఫ్ న్యూరో
రిహాబిలిటేషన్ సెంటర్ ఘనంగా ప్రారంభం






బి.ఎన్.రెడ్డి.నగర్, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ)

బి.ఎన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "లీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్ కు ఎల్బీ. నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మేనేజింగ్ డైరెక్టర్స్ దొండేటి పార్థు రెడ్డి, మంచి రెడ్డి తరుణ్ రెడ్డి లతో కలిసి వేర్వేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక సౌకర్యాలతో న్యూరో సంబంధిత వ్యాధులకు సమగ్ర చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. న్యూరో రిహాబిలిటేషన్ వంటి సేవలు ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్స్ మాట్లాడుతూ..నిపుణులైన వైద్యులు, ఆధునిక పరికరాలతో రోగులకు ఉత్తమ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు . న్యూరో కార్డియాక్ ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి విభాగాల్లో సమగ్ర చికిత్స అందిస్తామన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా 24 గంటల పాటు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు తమ సేవలని వినియోగించుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ పల్లి మండలం
అలంఖాన్ గూడ గ్రామపంచాయతీ పరిధిలోని

చిన్నన్న గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య

శంకర్ పల్లి 20 ప్రజా ప్రతిభ/సురేష్



ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ,"పేదలకు గృహం అనేది భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నాయి. ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా కృషి చేయడం మా ప్రధాన లక్ష్యం.అనంతరం శంకర్ పల్లి పట్టణంలో నిర్వహించిన మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహాత్మా బసవేశ్వర గారు సమాజంలో సమానత్వం, న్యాయం, శ్రమకు గౌరవం అనే విలువలను బోధించారు. ఆయన ఆలోచనలు ఈరోజు కూడా ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన చూపిన దారిలో నడుస్తూ సమాజ అభివృద్ధికి మనమందరం కలిసి కృషి చేయాలి. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజలతో కలిసి ముందుకు సాగుతాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు,బసవేశ్వర భక్తులు పాల్గొన్నారు

మహిళల బుజం మీద తుపాకీ పెట్టి బీసీల
వెన్ను విరిచే బిల్లు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: ఏప్రిల్ 20 ప్రజా ప్రతిభ/సురేష్



ఇప్పటికే 2023లో పార్లమెంట్ లో పాస్ అయిన మహిళా బిల్లును అమలు చేయకుండా దాని ముసుగు వేసి దేశంలో అధిక శాతం ఉన్న బీసీ, బహుజనుల గొంతు వినిపించనీయకుండా, వారి వాటా దక్కకుండా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల హక్కులను అణచి వేసే వీదంగా ఉన్న డెలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఓడించడం ప్రజాస్వామ్యానికి మంచి పరిణామం అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం పై జరుగుతున్న జరుగుతున్న దాడిని తమ పార్టీ రాహుల్, ప్రియాంక గాంధీ నాయకత్వంలో సమర్థవంతంగా తిప్పికొట్టింది. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడిందని వారు తెలిపారు. ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా బిల్లు ఆధారంగా ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ స్థానాలలో 33 శాతం మహిళలకు కేటాయించే సౌలభ్యం ఉండగా, అందుకు చిత్తశుద్ధి లేని ఎన్డీఏ కూటమి పెరగాల్సిన సీట్లకు, మహిళా రిజర్వేషన్ కు ముడిపెట్టి కుట్రపూరితంగా బహుజనుల, దక్షనాది రాష్ట్రాల హక్కులను కాల రాసే విధంగా చేసే కుట్రకు మహిళా ముసుగు తొడిగి ప్రజాస్వామ్యాన్ని అణచివేసే కుట్రను తమ అధినాయకత్వం ప్రజాస్వామిక వాదులను కూడగట్టి సమర్థవంతంగా తిప్ప కొట్టడంలో విజయం సాధించిందని తెలిపారు. ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రాలను దక్షిణాదు రాష్ట్రాలు సాకుతున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలను శాశ్వతంగా ఉత్తరాది రాష్ట్రాలకు ఆర్థికంగా, రాజకీయంగా బానిసలుగా మార్చే ఇలాంటి దొంగ బిల్లులు ప్రతి ఒక్కరు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని శ్రీజ్యోతి భీమ్ భరత్ కోరారు. ఇదే విషయాన్ని రానున్న రోజుల్లో ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో తిరిగి వివరిస్తామని తెలిపారు. అధిష్టానం, సీఎం ఇచ్చిన స్ఫూర్తితో ప్రజలందరికి బీజేపీ కుట్రలను, వారు తెచ్చే ఇటువంటి మోసపూరిత చట్టాలను ప్రజలకు తెలియచేస్తామని వారు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నే తెచ్చిన విజయ రమణి

డిప్యూటీ ఐఓఎస్ గుండప్ప పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏఫ్రిల్ 20,(ప్రజా ప్రతిభ)

డిప్యూటీ ఐఓఎస్ గుండప్పఉపాధ్యాయురాలిగా గత 26 సంవత్సరాలగా విశిష్ట సేవలు అందిస్తూ ఆవృత్తినే దైవంగా భావిస్తూ అంకిత భావంతో సేవలు అందించిన విజయ రమిణి సెవలు మరువలేనిని డిప్యూటీ ఐఓఎస్ గుండప్ప,పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు కొనియాడారు.హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ మండల పరిధిలోని బండిమెట్ పాటిగడ్డ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ పదవి విరమణ చేశారు. ఆమె పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల యందు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవి విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య ఐతిథులుగా హాజరైన గుండప్ప, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ... విద్యార్థికురాలైన ఉత్తమ ఉపాధ్యాయురాలై సకల సద్గుణ శీలియై అల రారుచున్న విజయ రమణి ఎన్నో అవార్డులు రివార్డులు వరించాయన్నారు. న్యూఢిల్లీ హై స్కూల్ సాయి పబ్లిక్ హై స్కూల్ రెడ్డి హై స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డులను పొంది 2013లో మండలం ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు దక్కించుకున్నారన్నారు. విజయ రమణి విద్యార్థులను సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను వేడి వెళ్లడం బాధాకరమైన కానీ ప్రతి ఒక్క ఉద్యోగి ఏదో ఒక రోజు పదవి విరమణ చేయడం తప్పదన్నారు. వారి శేషాజీవితం ఆయురారోగ్య, ఐశ్వర్య ప్రధమై సుఖశాంతులతో నిండు నూరేళ్లు సౌభాగ్యవతియై వర్ధిల్లాలని ఆ వరాన్ని సర్వేశ్వరుడు ప్రసాదించాలని, ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, అభిలాషిస్తూ, స్వేచ్ఛ వివాహంగమై విహరిస్తూ సంతోషంచాలని విముక్తి పరతంత్రాభినందనలతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఐఓఎస్ గుండప్ప,బండిమెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, అలాగే సీనియర్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శ్రీనివాస్, వేణుగోపాల్, ఝాన్సీ, జోష్ణ,అనేకమంది ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts

తుంకుంట బస్ స్టాప్ వద్ద చలివేంద్రాలను ప్రారంభించిన

మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్

మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 20)ప్రజా ప్రతిభ)

శామీర్‌పేట: గ్రేటర్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 300వ డివిజన్ తుంకుంట పట్టణంలో సోమవారం రాజీవ్ రహదారిపై బస్ స్టాప్ ల వద్ద వెళ్లే బాటసారులకు, ప్రయాణికులకు మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్,చల్లని మంచి నీరు, తోపాటు ఈరోజు మజ్జిగ పంపిణీ చేశారు. తీవ్రమైన వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని దాహం తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో రహదారులపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి తాగునీరు, , మజ్జిగ వంటి శీతల పదార్థాలు అందించడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ప్రయాణికుడి దాహం తీర్చడం లక్ష్యంగా ఈ సేవ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.స్థానిక ప్రజలు ఇటువంటి సేవా కార్యక్రమాన్ని చేసినందుకు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మొన్నే భిక్షపతి, టి ఆర్, రవీందర్ గౌడ్, బ్రహ్మచారి, జి మహేష్ జి సుధాకర్, బి వెంకటేష్, మన్నె రాజు , ఈ కార్యక్రమంలోనాయకులు ప్రజలు ఆనందంతో మంచినీరును అందించిన మహానుభావునికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు.



శ్రీధర్!! నీ హంతకులు ఎక్కడ?

బొడ్డు కోసుకున్న తల్లి జన్మ బొడ్డు శ్రీధర్ రెడ్డి హంతకులు ఎవరు,?

బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఉద్యమం ఎక్కడ ఉంది??

ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎందుకు మౌనం,!!

మే 23 తో రెండేళ్లు పూర్తి

మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లాలోని చిన్నంబాయి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగింది మే 23 రెండేళ్లు పూర్తవుతున్నా కూడా హత్య చేసిన నిందితులను అరెస్టు చేయకపోవడం లో రాజకీయ కోణం ఉన్నట్లు ప్రచారం కొనసాగుతుంది. ఇందులో ముఖ్యంగా అప్పట్లో టిఆర్ఎస్ పార్టీలో కీలకంగా చిన్నంబాయి మండలంలో బొడ్డు శ్రీధర్ రెడ్డి ఒక నాయకుడిగా ఎదుగుతున్న సందర్భంలో మే నెల 23న తన ఇంటి ముందు ఎండాకాలంలో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను దారుణంగా హత్య చేసిన సంఘటన పైన రాష్ట్రవ్యాప్తంగా బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది ,అయినా ఆయనను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అప్పట్లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తో పాటు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, కొల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు బీరం హర్షవర్ధన్ రెడ్డి తోపాటు అనేకమంది టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు శ్రీధర్ రెడ్డి హత్య పైన ఆర్భాటం చేసినా కూడా ఫలితం శూన్యం. ఇటీవల మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్వయంగా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ని కలిసి శ్రీధర్ రెడ్డి హంతకులను బయట పెట్టాలని కేసును చేదించాలని డిమాండ్ చేసినా కూడా ఫలితం శూన్యం శ్రీధర్ రెడ్డి హంతకులను వారం పది రోజుల్లో అరెస్ట్ చేయకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా ఎస్పీకి వివరించినా కూడా శ్రీధర్ రెడ్డి హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదు, గతంలో వనపర్తి జిల్లాలో పనిచేసిన అప్పటి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శ్రీధర్ రెడ్డి హత్య కేసులో పురోగతి సాధిస్తున్న సందర్భంలో ఆయనను అకారణంగా ఈ జిల్లా నుంచి బదిలీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనేక విషయాలలో అప్పటి జిల్లా ఎస్పీ కీలకంగా పని చేయడమే కాక ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు ముక్క సూటిగా మాట్లాడే అప్పటి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బదిలీపై రాజకీయం ఉందన్న విషయం రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగింది. ఈ సందర్భంలో ఆయన బదిలీ అయినప్పటికీ ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఈ శ్రీధర్ రెడ్డి హత్య కేసుల్లో పురోగతి సాధిస్తామని నిందితులను పదిలిపెట్టే ప్రసక్తి లేదని చెప్పినా కూడా ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం వెనుక అనుమానాలు వస్తున్నాయి. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావు పేరును రాజకీయంగా వాడుకుంటూ మంత్రి పాత్ర ఉన్నట్లు మాజీమంత్రి పదేపదే ఆరోపణ చేసినా కూడా ఫలితం దక్కలేదు. శ్రీధర్ రెడ్డి హత్య ఏ కోణంలో జరిగిన ఎందుకు నిందితులను నిష్పక్షపాతంగా పోలీసులు అరెస్టు చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకపక్క కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



తో పాటు జిల్లాలోని అప్పటి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేశారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసును కేవలం ఒక రాజకీయంగా వాడుకుంటూ వదిలిపెడుతున్నారని వనపర్తి జిల్లాతో పట్టు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉందన్న సంగతి పోలీసులు నిర్ధారించాలి. పోలీస్ శాఖ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా ప్రవర్తిస్తూ కీలకమైన హత్య కేసులను వదిలిపెట్టి చిన్న చిన్న చిల్లర దొంగలను పట్టుకుంటున్నారని వనపర్తి జిల్లాలో అనేక పెండింగ్ కేసులు పురోగతి సాధించడం లేదని అలాంటి కేసుల పైన ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు శ్రీధర్ రెడ్డి రేపు మరో వ్యక్తి తర్వాత ఇంకో వ్యక్తి ఈ విధంగా హత్యల పరంపరం కొనసాగకుండా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కఠిన శిక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులపై నమ్మకం విశ్వాసం కోల్పోకుండా మొక్కుబడిగా రాజకీయాలకు ప్రభుత్వాలకు అనుకూలంగా పనిచేయకుండా నిబద్ధతతో నిజాయితీగా పనిచేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. గతంలో జరిగిన అనేక నేరాలు పెండింగ్ లో ఉన్నాయని అలాంటి కేసులు పైన ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసు విషయం పైన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా ఎస్పీతో అనేకసార్లు చర్చ జరిపిన కూడా నేటికీ నిందితుల అడ్రస్ గల్లంతు హత్య కేసు పైన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు వస్తున్నాయి. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో కాంగ్రెస్ పార్టీ మంత్రికి ఎలాంటి సంబంధం లేదని అలాంటి సందర్భంలో రాజకీయంగా శ్రీధర్ రెడ్డి హత్యను వాడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం పెత్తనం కొనసాగడం దుర్మార్గమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడా అనేక హత్యలు జరిగాయని దాడులు జరిగిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆ రోజుల్లో అధికారంలో లేకపోయినా కూడా మౌనంగా ఉన్నామని ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు అంటున్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా చూడడం వెనకన అనేక అనుమానాలు దారితీస్తున్నాయి. చివరకు శ్రీధర్ రెడ్డి హత్యకు హంతకులు ఎవరు! వెంటనే తేల్చాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామాన్య కార్యకర్తలకు సామాన్య ప్రజలను హత్య చేస్తే దిక్కు పోతుందని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా పోలీసులు శ్రీధర్ రెడ్డి హత్య పైన తాడోపేడో తేల్చి అనుమానాలను నివృత్తి చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన గురుకులంలో ఆర్చరి,అథ్లెటిక్స్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచనలు

అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యం

గురుకుల సెక్రటరీ ఆదేశాల మేరకు క్యాంప్ నిర్వహణ

కోచ్‌లు, పీఈటీల ద్వారా ప్రాక్టికల్ ట్రైనింగ్

భద్రాచలం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

గిరిజన విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆర్చరి (విలువిద్య) మరియు అథ్లెటిక్స్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్--2026 సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ క్యాంప్‌ను భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూణేం కృష్ణదొర ప్రారంభించి విద్యార్థినీలకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకుని శ్రద్ధగా అభ్యాసం చేస్తే జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా ప్రతిభ చూపే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాల ప్రిన్సిపాల్ హేమలత మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ, ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన బాలికల గురుకుల పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. తేది 20 ఏప్రిల్ నుండి 29 ఏప్రిల్ 2026 వరకు మొత్తం 10 రోజులపాటు గురుకుల సెక్రటరీ శ్రీమతి సీతాలక్ష్మి ఆదేశాల మేరకు ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ క్యాంప్‌లో ముఖ్యంగా ఆర్చరి (విలువిద్య) పై ప్రత్యేక శిక్షణతో పాటు అథ్లెటిక్స్ విభాగంలో పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, జావెలిన్ త్రో, షాట్‌పుట్ వంటి విభిన్న క్రీడలపై విద్యార్థినీలకు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత పీడీలు, పీఈటీలు విద్యార్థులకు శిక్షణా విధానాలు, నైపుణ్యాలు వివరంగా బోధిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల ఏవో నరేందర్, కోచ్‌లు, పీడీ కె. గోపాలకృష్ణ, పీఈటీలు సరిత, గీత తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- వ్యవసాయ అధికారి బి అరుణ్ బాబు



ములకలపల్లి , ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చే రెండొవ విడత రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాని ప్రత్యక్ష ప్రసారం పూసుగూడెం రైతు వేదికలోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరు అయిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో పూసుగూడెం సర్పంచ్ భూక్యా ధర్మ, సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, గుట్టగూడెం సర్పంచ్ ఊకె చిన్న రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్పుల తులసిరామ్, ఏడిఏ రవి కుమార్, ఎంఏఓ అరుణ్ బాబు, ఏపీఎం, ఏఈఓ లు రజనీకాంత్, రాహుల్ గాంధీ, రైతులు పాల్గొన్నారు.

పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- రైతుల కృతజ్ఞతలు



తిరుమలాయపాలెం ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలైన తెట్టెలపాడు, కేశవాపురం, పాపాయిగూడెం, ఎదులచెరువు, బీచురాజుపల్లి తండా, బాలాజీ నగర్ తండా, రమణ తండా, బలరాం తండా గ్రామాల రైతులు పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ను, ఇంచార్జ్ తంబూరు దయకర్ రెడ్డి ను కోరారు. రైతుల వినతిని పరిగణలోకి తీసుకుని వెంటనే అధికారులతో చర్చించి పిండిప్రోలులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ప్రారంభంతో రైతులకు తమ పంటను సమీపంలోనే విక్రయించే సౌలభ్యం కలిగింది. రవాణా ఖర్చులు తగ్గి, సమయానికి ధాన్యం అమ్ముకునే అవకాశం లభించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి ఊతమిచ్చే ఈ చర్య రైతులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రైతుల తరపున పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

సీతారాంపురంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్ష

శాలువాతో ఎమ్మెల్యేకు ఘన సత్కారం



భద్రాచలం, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గ్రామంలోని భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఐక్యత, సామాజిక సౌహార్దానికి నిదర్శనంగా నిలిచింది.

గిరిజన మిని గురుకులంలో
అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

స్థానిక మండల విద్యార్థినీలకు ప్రాధాన్యత

ఏప్రిల్ 21 నుంచి మే 7 వరకు దరఖాస్తుల స్వీకరణ



భద్రాచలం, ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ):

2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మిని గురుకులం బాలికల విద్యాలయంలో 1వ మరియు 5వ తరగతులలో మిగిలిన బ్యాక్‌లాగ్ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక మండలానికి చెందిన అర్హత గల విద్యార్థినీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, స్థానికంగా అభ్యర్థులు లేని పక్షంలో సమీప మండలాల విద్యార్థినీలకు అవకాశమిస్తామని చెప్పారు.దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 21 నుండి మే 7 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీలు తమ దరఖాస్తులను పినపాక మిని గురుకులం ప్రధానోపాధ్యాయురాలికి సమర్పించవచ్చని సూచించారు. ఖాళీల వివరాలు1వ తరగతి -- 30 సీట్లు5వ తరగతి -- 5 సీట్లుమొత్తం -- 35 సీట్లుఎంపిక విధానంప్రవేశాలు లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించబడతాయని అధికారులు తెలిపారు. అర్హతలు ఉ అవసరమైన పత్రాలుదరఖాస్తు చేసుకునే విద్యార్థినీలు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, జనన తేది వివరాలు, మొబైల్ నంబర్ సమర్పించాలి. 1వ తరగతికి దరఖాస్తు చేసే విద్యార్థినీల వయస్సు ఆరు సంవత్సరాలు ఉండాలి.ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం (సీబీఎస్ఈ సిలబస్)లో విద్య బోధన జరుగుతుందని తెలిపారు.మరిన్ని వివరాలకు 9701495907, 7702652708 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు కోరారు.

ఎమ్మెల్యే కూనంనేని
పరామర్శించిన మద్దెల బృందం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాదు నుండి కొత్తగూడెంకు తిరిగి వచ్చిన స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుని సోమవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే సాంబశివరావుకు సూచించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో భారతరత్నఅంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఐ ఎన్ టి యు సి సెంట్రల్ కమిటీ మెంబర్ సబ్బారపు మధుసూదన్ చిన్ని, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా రమేష్, జిల్లా నాయకులు బొమ్మెర అశోక్, మాల మహానాడు రాష్ట్ర మహిళా నాయకు రాళ్లమేధిని లక్ష్మి, మేరుగు అనసూర్య, కరీష రత్నకుమారి, మందా నిర్మల తదితరులు ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో
సమ్మర్ కోచింగ్ క్యాంప్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా ప్రతిభ):

సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగంగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు(బాలురు బాలికలకు)కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 27వ తేదీ నుండి వచ్చేనెల 21 తేదీ వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడుతుందని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ జీవి కిరణ్ కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన పిల్లలు 27వ తేదీన సాయంత్రం 5.00 గంటలకు ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జివి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు పాల్గొని క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినదిగా కోరారు.

ఐ టి సి భద్రాచలం పేపర్ బోర్డ్స్
వద్ద ఉధృతమైన ఐ ఎన్ టి యు సి నిరసన

-14వ ఎల్ టీ ఏ జాప్యంపై కార్మికుల తీవ్ర ఆగ్రహం

-ఎండను సైతం లెక్క చేయక నిర్విరామంగా 8 గంటల పాటు ధర్నా

-కార్మిక నినాదాలతో మార్మోగిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లి

-పరిశ్రమ చరిత్రలో మొదటిసారి 8 గంటల పాటు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ధర్నాలి

బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో గల భద్రాచలం పేపర్ బోర్డ్ (ఐ టి సి) యూనిట్ వద్ద ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఆధ్వర్యంలో కార్మికులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. 14వ ఎల్ టీ ఏ అమలులో యాజమాన్యం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ. నినాదాలు చేస్తూ అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు బైఠాయించారు.ఈ నిరసన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు గోనే రామారావు , ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిశ్రమ లాభాల్లో నడుస్తున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. మ్యాన్ పవర్ తగ్గించి పని భారాన్ని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘానికి కూడా హెచ్చరిస్తున్నాం వేతన ఒప్పందంపై ఎన్నో ఆశలతో ఉన్న కార్మికులను ఇంకా మోసగించకండి. గతంలో అపోజిషన్గా ఉండి ప్యాకేజ్ సాధనకై గొంతెత్తి అరిసిన సందర్భాలను గుర్తు చేసుకోండి! అర్ధనగ్న ప్రదర్శనలతో ఒక్క మాన్ పవర్ కూడా



తీయకూడదన్న కార్మికుల ఆవేదన అర్థం చేసుకోండి! నూతన కోటర్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి! రిటైర్డ్, వైద్యం, విద్య, బదిలీ కార్మికుల పర్మనెంట్, శ్రీరామనవమికి పేయిడ్ హాలిడే, జాబ్ క్యాలెండర్, డిపార్ట్మెంట్ గ్రేడ్లకై వేచి ఉన్న, తపిస్తున్న కార్మికులను । దృష్టిలో పెట్టుకొని 22,000/- తగ్గకుండా వేతన ఒప్పందం పూర్తి చేయండి. అలాగే పరిశ్రమ 50 సం।।రాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి కార్మికునికి పది గ్రాముల గోల్డ్ కాయిన్ బహుమతిగా ఇప్పించండి. మీకు ప్రతికూల పరిస్థితులు ఉంటే రండి కార్మికుల్లో కలవండి కార్మికులను న్యాయం చేసే భాగంలో మాతో కలవండి మీకుపూర్తిసహాయాసహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆఫీస్ బేరర్స్ నాయకులు కార్యకర్తలు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో
కోండ్రు రామచంద్రుకు జాతీయ అవార్డు ప్రదానం

తిరుమలాయపాలెం ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించిన జాతీయ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కోండ్రు రామచంద్రుకు జాతీయ స్థాయి అవార్డు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన సమాజ సేవలో చేసిన కృషి అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారం ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చిత్తశుద్ధిని గుర్తించి అవార్డు ప్రదానం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ హాజరై రామచంద్రు సేవలను కొనియాడారు అలాగే తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ భూపాల్ మహిళా తహసీల్దార్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధ పాల్గొని అభినందనలు తెలిపారు ఈ వేడుకలో గాన కోకిల గాయకుడు గిద్దె రామనర్సయ్య తన గానంతో ఆకట్టుకోగా వెంకటేశం గాదె కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు అవార్డు అందుకున్న కోండ్రు రామచంద్రు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత సేవ చేస్తానని తెలిపారు కార్యక్రమంలో పలువురు ప్రముఖులు అభిమానులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనను అభినందించారు



విద్యుత్ సౌధ ముట్టడి జయప్రదం చేయాలి

చలో విద్యుత్ సౌధకు కార్మిక వర్గం తరలిరావాలి..

సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ వల్లూరు వెంకటరత్నం

మణుగూరు ఏప్రిల్20 ప్రజాప్రతిభ

సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పెరిగిపోతున్నందున, వాటి వసూలుకై, సింగరేణి సంస్థ పరిరక్షణకై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న హైదరాబాద్ లో చలో విద్యుత్ సౌధ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మారావు, వల్లూరు వెంకటరత్నం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... కార్మికులు కష్టపడి పనిచేసి సింగరేణిని లాభాల్లోకి తీసుకొని వచ్చినప్పుడు తమ గొప్పతనంగా చెప్పుకునే ప్రభుత్వాలు, తమ ఆధ్వర్యంలోని విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పేరుకుపోతుంటే వాటి వసూలుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బకాయిలు పెరిగి పోతున్నందున నిధుల కొరత తో కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించ లేకపోవడం, వైద్య సదుపాయాలు కల్పించలేకపోవడం, క్వార్టర్ల రిపేరు, క్వార్టర్ లేని కార్మికులకు ఇంటి కిరాయి చెల్లించకపోవడం వంటివి చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం చేస్తున్నారని ఆరోపించారు. బకాయిలు ఉన్న సంస్థలకు సింగరేణి నుండి బొగ్గు సరఫరా, ఎస్టిపిపి నుండి విద్యుత్ ఇవ్వడం నిలిపి వేయాలని సూచించారు. సింగరేణికి వచ్చిన లాభాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెంట్లు, సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులు తీసు కోవడంలో చూపే శ్రద్ధ, సింగరేణి బకాయిల వసూలలో ప్రభుత్వాలు చూపెట్టి. సింగరేణి సంస్థను ఆర్థికంగా బ్రతి కించాలని కోరారు. అసెంబ్లీలో బకాయిల గురించి మాట్లాడకుండా




నిరాశకు గురి చేశారని, చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రకటించిన మెడికల్ బోర్డును సైతం ఏర్పాటు చేయించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు.బకాయిలు వసూలు చేసుకోకుండా ఎన్ని లాభాలు వచ్చిన ఫలితం ఉండదని తెలిపారు. ఇప్పటికే సింగరేణి యాజమాన్యం కార్మికుల వేతనాలు, ఇతర ఆర్థిక అవసరాల దృష్ట్యా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నదన్నారు. దీంతో సింగరేణి బకాయిలు పెరగడంతో పాటు తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు కట్టడం వంటి వాటి వలన సింగరేణికి మరింత నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణిపై గొప్పలు చెప్పే ప్రజా ప్రతినిధులు అవసరమైతే బకాయిలు ఇప్పించి, సింగరేణిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విల్సన్ రాజ్, మహమ్మద్ ముజఫర్, సాయి కృష్ణ, సుమన్, విజయ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నా దెబ్బకు కదిలిన యంత్రాంగం
పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

తిరుమలాయపాలెం ఏప్రిల్ 20 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న రైతుల సమస్యలపై శనివారం పిండిప్రోలు సమీపంలోని తెట్టెలపాడు క్రాస్ రోడ్ జాతీయ రహదారిపై నిర్వహించిన ఆందోళనలు ఫలితాన్నిచ్చాయి. రైతుల ధర్నాతో కదిలిన అధికార యంత్రాంగం వెంటనే స్పందించి పిండిప్రోలు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి రైతుల సమస్యలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించగా, మంగళవారం నుండి పిండిప్రోలులో కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. గత వారం జరిగిన రైతుల ధర్నా కార్యక్రమం ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంతో పాటు “మనం న్యూస్”లో ప్రచురితమైన కథనం కూడా అధికారులను చర్యలకు దారితీసింది. మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ చొరవతో కొనుగోలు కేంద్రం ప్రారంభానికి వేగవంతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని వల్ల ఇప్పటివరకు తమ పంటను విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఉపశమనం లభించనుంది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల నాయకుడు బిల్లగిరి ధనుంజయ్ మాట్లాడుతూ, రైతుల సమస్యలను పట్టించుకుని స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు కేంద్రాల పెంపుతో రైతులకు సరైన ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల ఐక్య పోరాటం, మీడియా పాత్ర కలిసి మండలంలో మొక్కజొన్న రైతులకు అనుకూల పరిస్థితులు తీసుకువచ్చాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇప్పుడు సంయుక్త మీనన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుంది. ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

యూత్ మూవీకి రిషబ్ శెట్టి ఫిదా

ఇటీవల విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకుంటోంది 'యూత్' మూవీ. ఇప్పటికే దీనిపై ఎంతోమంది సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా.. తాజాగా రిషబ్‌శెట్టి కూడా దీనికి ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. చాలాకాలం తర్వాత, ఒక సినిమా చూస్తున్నంతసేపు నేను నవ్వుతూనే ఉన్నాను. 'యూత్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప బహుమతి 'యూత్'. తెరపై నటీనటులంతా చాలా సహజంగా కనిపించారని రిషబ్ అన్నారు. దర్శకుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన రిషబ్ సినిమా రంగానికి కెన్ కరుణాస్ ఒక గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు.



'యూత్' కథేంటంటే..: మధ్యతరగతి కుటుంబానికి చెందిన టీనేజర్ ప్రవీణ్ (కెన్ కరుణాస్). అతడి అల్లరి పనుల వల్ల స్కూల్‌లో ఏ అమ్మాయీ తనవైపు కన్నెత్తి కూడా చూడదు. కానీ, ప్రవీణ్ మాత్రం తన స్కూల్ లైఫ్ పూర్తయ్యేలోపు ప్రేమించాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే గంగవల్లి (అనీషా అనిల్ కుమార్), ప్రేషిక (మిన్నాక్షి దినేష్), సోనాల్ (ప్రియాన్షీ యాదవ్) తన జీవితంలోకి వస్తారు. మరి ఆ ముగ్గురి వల్ల ప్రవీణ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ప్రేమ, బ్రేకప్, అవమానాలు లాంటి అనుభవాలతో అతడు నేర్చుకున్న జీవిత పాఠమేంటి? ఈ ప్రయాణంలో తన తల్లిదండ్రులు ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరమూడు), సరోజ (దేవదర్శిని) పాత్రలకి ఉన్న ప్రాధాన్యం ఏంటి? వారి కలల్ని హీరో నెరవేర్చాడా? అన్నది మిగిలిన కథ.

బాబూ మోహన్‌కు రేలంగి అవార్డు

హాస్యనటచక్రవర్తి పద్మశ్రీ రేలంగి అవార్డును నటుడు డా.బాబుమోహన్ అందుకున్నారు. 41ఏండ్ల నటజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ అండ్ భారత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, నాగబాల సురేశ్,



నటుడు రాంకీ, 30ఇయర్స్ పృథ్వీరాజ్ తదితరులు అతిథులుగా పాల్గొని తెలుగు సినిమాకు బాబుమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు.

బాబుమోహన్ మాట్లాడుతూ 'రేలంగి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ 41ఏండ్ల నట జీవితంలో నన్ను పోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవార్డుల కంటే ప్రజల ఆశీస్సులే గొప్ప దీవెన. ఇక 'పద్మ' అవార్డు వస్తే సంతోషం. రాకపోయినా ఫర్వాలేదు' అని బాబుమోహన్ అన్నారు.



హోంబలే నుంచి మహావతార్ పరశురామ్

కేజీఎఫ్, కాంతారా, సలార్, మహావతార్ నరసింహ.. ఇలా వరుస బ్లాక్‌బాస్టర్స్‌తో సినిమా స్థాయిని పెంచిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో యానిమేటెడ్ దృశ్యకావ్యం 'మహావతార్ పరశురామ్' రాబోతోంది. పరశురామ జయంతి సందర్భంగా 'మహావతార్' సినీమాటిక్ యూనివర్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని, గ్లింప్స్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గొడ్డలి చేతబట్టి నరమేధాన్ని సృష్టిస్తున్న పరశురాముడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశును(గొడ్డలి), రక్తంతో తడిచి ముద్దయిన యుద్ధభూమిని, దూరంగా భీతితో చూస్తున్న సైన్యాన్ని పోస్టర్‌లో చూపిస్తూ కథపై మరింత ఆసక్తిని పెంచారు మేకర్స్. మహావిష్ణు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్‌గా, గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

గుజరాత్‌కు ఝలక్..
ముంబై ఇండియన్స్ విజయం

ఐదు ఓటముల తర్వాత విజయం

తిలక్ వర్మ సూపర్ శతకం

99 రన్స్ తేడాతో గుజరాత్ చిత్తు

అహ్మదాబాద్: ఎట్టకేలకు మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ విజయం రుచి చూసింది. గత నెల 29న తమ ఆరంభ మ్యాచ్‌లో నెగ్గిన ఈ జట్టు వరుసగా ఐదు ఓటములతో డీలా పడింది. ఇక ప్లేఆఫ్స్ అవకాశాలు కూడా ప్రమాదంలో పడుతున్న వేళ.. సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జూలు విదిల్చింది. పరుగుల కోసం ఇబ్బందిపడుతున్న తిలక్ వర్మ (45 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 101 నాటౌట్) కళ్లు చెదిరే శతకంతో అదుర్స్ అనిపించుకున్నాడు. అటు బౌలర్లు కూడా ముప్పేట దాడికి దిగడంతో టైటాన్స్‌పై 99 పరుగుల తేడాతో ముంబై ఘనవిజయం సాధించింది. ఇక హ్యాట్రిక్ విజయాలతో ఊపు మీదున్న గుజరాత్‌ను బ్యాటింగ్ వైఫల్యం దెబ్బతీసింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 199 పరుగులు చేసింది. నమన్ ధిర్ (32 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 45) రాణించాడు. రబాడకు 3 వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ తిలక్ వర్మ ఒక్కడి స్కోరును కూడా సాధించలేకపోయింది. అశ్వని (4/24) ధాటికి 15.5 ఓవర్లలో 100 పరుగులకే కుప్పకూలింది. సుందర్ (26) టాప్‌స్కోరర్. శాంట్నర్, ఘజన్‌ఫర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా తిలక్ నిలిచాడు.

తొలి బంతి నుంచే తడబాటు:



భారీ ఛేదనలో గుజరాత్‌కు తొలి బంతికే ఝలక్ తగిలింది. ఓపెనర్ సుదర్శన్‌ను గోల్డెన్ డకౌట్ చేసిన పేసర్ బుమ్రా ఈ సీజన్‌లో మొదటి వికెట్ తీశాడు. ఆ తర్వాత బట్లర్ (5), కెప్టెన్ గిల్ (14) కూడా నిరాశపర్చగా.. శాంట్నర్ ఎనిమిదో ఓవర్‌లో సుందర్, ఫిలిప్స్ (6)లను అవుట్ చేశాడు. దీంతో జీటీ 55/5 స్కోరుతో ఓటమి దిశగా పయనించింది. తెవాటియా (8), సుందర్ జోడీ కాసేపు క్రీజులో నిలిచి



ఆరో వికెట్‌కు 24 పరుగులు జోడించింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో పేసర్ అశ్వని.. తెవాటియా, రషీద్ (4), షారుక్ (17)ల పనిబట్టాడు. తిలక్ హవా: ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్న తిలక్ వర్మ కసిదీరా బ్యాట్ ఝుళిపించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి.. ఈ మ్యాచ్‌లోనూ శుభారంభం దక్కలేదు. రబాడ వరుస ఓవర్లలో వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచాడు. డానిష్ మలేవర్ (2) రెండో ఓవర్‌లోనే వెనుదిరగ్గా.. గత మ్యాచ్‌లో శతకం బాదిన డికాక్ (13)ను రిటర్న్ క్యాచ్‌తో రబాడ అవుట్ చేశాడు. అటు సూర్య (15)ను కూడా రబాడే అవుట్ చేయడంతో ముంబై పవర్‌ప్లేలో 46/3 స్కోరుతో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో నమన్ ధిర్‌కు తిలక్ అండగా నిలవడంతో నాలుగో వికెట్‌కు 52 పరుగులు జత చేరాయి. 13వ ఓవర్‌లో నమన్‌ను పేసర్ ప్రసిద్ధ్ అవుట్ చేశాక తిలక్ హవా ఆరంభమైంది. 15వ ఓవర్‌లో 6,4,4తో ఎదురుదాడికి తెర లేపాడు. అటు హార్దిక్ (15) మాత్రం షాట్లు ఆడలేకపోయాడు. రషీద్ ఓవర్‌లో 6,4 బాదిన తిలక్ 18వ ఓవర్‌లో పేసర్ అశోక్‌కు చుక్కలు చూపించాడు. వరుసగా 6,4,4,6,6తో 26 పరుగులు అందించాడు. అంతేకాకుండా 15 ఇన్నింగ్స్ తర్వాత ఫిఫ్టీ పూర్తి చేయగలిగాడు. అటు హార్దిక్‌ను సిరాజ్ అవుట్ చేయడంతో ఐదో వికెట్‌కు 81 పరుగుల తుఫాన్ భాగస్వామ్యం ముగిసింది. ఇందులో తిలక్‌వే 64 పరుగులున్నాయి. ఇక చివరి ఓవర్‌కు ముందు తిలక్ 80 రన్స్‌తో ఉండగా అతడి సెంచరీపై ఉత్కంఠ నెలకొంది. కానీ పేసర్ ప్రసిద్ధ్ వేసిన ఈ ఓవర్‌లో మరోసారి విరుచుకుపడి 4,6,6,4తో చివరి బంతికి ఐపీఎల్‌లో తొలి సెంచరీని నమోదు చేసి సంబరాల్లో మునిగాడు. తానెదుర్కొన్న తొలి 22 బంతుల్లో 19 పరుగులే సాధించిన తిలక్ ఆఖరి 23 బంతుల్లో 82 పరుగులు చేయడం విశేషం.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341